ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

తెలుగు దినపత్రిక

బుధవారం, మార్చి 4, 2026 | సంపుటి - 22 | సంచిక 157 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

తెలంగాణ హైకోర్టుకు

## బాంబు బెదిరింపు

### వారంలో ఇది రెండోసారి



**హైదరాబాద, నినాదం:**

తెలంగాణ హైకోర్టుకు మరో సారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ మెయిల్ పంపినట్లు తెలుస్తోం ది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు.

2

ఆ ఐదు గ్రామాలను

## తెలంగాణలో కలపాలి

- పాలకల్తీకి ప్రభుత్వానిదే బాధ్యత
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**భద్రాచలం, నినాదం:**

భద్రాచలం చుట్టూ ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణాకు ఇవ్వాలని సీపీఐ తరపున కోరుతున్నామని సిపి జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. విభజన సందర్భంగా ఎపిలు కలిపిన ఆ ఐదు గ్రామాలు తెలంగాణలో తిరిగి విలీనం చేయాలన్నరు. లేకుంటే తీవ్ర సమస్యలు వస్తాన్నారు.

జంట హత్య

## కలకలం

### భార్య, అత్తను హతమర్చిన దుండగుడు




**కాకినాడ, నినాదం:**

తూర్పుగోదావరి జిల్లాలో దారుణం జరిగింది. ఓ వ్యక్తి తన భార్య, అత్తను కత్తితో నరికి చంపాడు. సీతానగరం మండలం బొబ్బిలంకలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను లత, లక్ష్మిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోదదాసి సీతారామరాజు, లత ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి.

2

మూడు వారాల్లోగా ఇబ్రహింపట్నం

## మున్సిపల్ ఎన్నిక

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు




**హైదరాబాద్,మార్చి 3(నినాదం):**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ కార్డు బీఆరఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది .

తెలంగాణలో అప్పు చేయకుండా

## పూటగడవని స్థితి

- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ




**హైదరాబాద్,మార్చి 3(నినాదం):** అప్పు చేయకుండా పూట గడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇ ప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ▸▸తరువాయి 2లో..

# రామగుండంలో ఇందన దొంగలు

ప్రభుత్వానికి చెందిన ఇంధన నిల్వ కేంద్రాల నుంచి అక్రమార్కులు పట్ట పగలే డ్రమ్ముల కొద్దీ డీజిల్,పెట్రోల్ దొంగిలిస్తున్నారు.ఈ ఘటనలు వెలుగులోకి రావడం అక్కడ తీవ్ర కలకలం రేపుతోంది.ఈ తంతు పెద్దపల్లి జిల్లా రామ గుండంలో ప్రతి మూడురోజులకోసారి జరుగుతుంది.

- రైల్వే ట్యాంకర్ల నుండి డీజిల్,పెట్రోల్ దోపిడి
- సర్కారు నిల్వ కేంద్రాలకు భారీ గండి
- చిన్న చిమ్మురే చాలు ప్రమాదంలో 3 గ్రామాలు!




**రామగుండం, మార్చి 3(నినాదం):**

ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ నుండి హిందుస్తాన్ పెట్రోలియం వైపు వెళ్తున్న ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుని మార్గమధ్యంలోనే కొందరు ఇందనం దొంగిలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అపాయానికి చేరువలో ఆ గ్రామాలు..!**

ఈ ప్రమాదకర చర్యల వల్ల మొగిలిపాడు, బద్రిపల్లి, మల్యాలపల్లి గ్రామాలు అగ్ని ముప్పు నీడలో ఉన్నాయి. ట్యాంకర్ల నుంచి ఇంధనం అక్రమంగా తీసే సమయంలో లీకేజీ జరిగితే చిన్న చిమ్మురు చాలు భారీ అగ్ని ప్రమాదం సంభవించే ప్రమాదం ఉంది. సమీప ఇళ్లు, పంట పొలాలు, వందల కుటుంబాల ప్రాణాలు క్షణాల్లో ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొంటుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల బద్రిపల్లి సమీపంలో రైల్వే ట్యాంకర్ నుంచి ఇంధనం దొంగిలిస్తున్న దుండగులను గ్రామస్తులు వెంటాడిన ఘటన ఉద్రిక్తత సృష్టించింది. దుండగులు బకెట్లు, డీజిల్–పెట్రోల్‌ను అక్కడే వదిలి పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఇంధనం కారిపోతే గాలిలో విష వాయువులు వ్యాపించే ప్రమాదముండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

**లోపించిన బాధ్యత, అంతా అభద్రత ?**

కాగా పై వ్యవహారానికి సంబంధించి సంబంధిత అధికారులెవరికీ, తమ పట్ల భద్రత,బాధ్యతా లోపించాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ట్యాంకర్లపై జీపీఎస్ పర్యవేక్షణ సక్రమంగా జరుగుతుందా? రాత్రి గస్తీ ఎందుకు లేదు? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.తర్వాత కాదు...ప్రమాదానికి ముందే తగిన చర్యలు చేపట్టి తమ గ్రామాల ప్రాణాలను కాపాడండి అంటూ పై మూడు గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. ఇది కేవలం చోరీల సమస్యేకాదు... ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర అంశంగా భావించాలని. అధికారులు తక్షణమే స్పందించి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



ఇద్దరు పిల్లలను చంపి

## తల్లి ఆత్మహత్య

### కుటుంబ కలహాల కారణంతో..



**భువనగిరి, నినాదం:**

కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. ఇద్దరు పిల్లల్ని చంపి, ఓ తల్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి.

2

## ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లాలు వీడి రావద్దు

### ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి

### విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన

- 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు
- గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



**రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన`ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు.**

**హైదరాబాద్, మార్చి 3(నినాదం):**

గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి. విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ▸▸తరువాయి 2లో..



# ఆగని యుద్ధం

- విరుచుకు పడుతున్న ఇరాన్
- బహ్రాయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసం
- తడిసి మోపెడు అవుతున్న యుద్ధం ఖర్చు
- అమెరికా నెత్తిన భారీగా భారం పడడం ఖాయం
- ఇప్పటికే 7వేల కోట్లు ఖర్చయినట్లు అంచనాలు
- ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా
- ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం
- కమేనీ కదలికలను గుర్తించి..పక్కాగా బాంబింగ్
- హర్ముజ్ జలసంధి మూసివేత
- ఎవరైనా వెళితే పేల్చేస్తాం
- ఇరాన్ వార్నింగ్‌తో చమురు సంక్షోభం

2 6



పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే ముడిచమురు ధరలు పెరుగుతుండగా.. ఇరాన్ ఇచ్చిన వార్నింగ్ మరింత ఆందోళనకు దారితీస్తోంది. హోర్ముజ్ జలసంధి ని మూసివేశామని, నౌకలు దానిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని హెచ్చరించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్.. నౌకాదళ సిబ్బంది ఆ పని చేస్తారని ఇరాన్ హెచ్చరించింది.

### యుద్ధం వేళ.. ఇరాన్‌లో భూకంపం

ఇజ్రాయెల్, అమెరికా వైమానిక దాడులతో హడలెత్తిస్తున్న వేళ ఇరాన్‌ను భూకంపం కూడా వణికిస్తోంది. ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో కాసేపటి క్రితం 4.3 తీవ్రతతో భూకంపం సంభంచింది.

మృతదేహాన్ని

## పీక్కుతిన్న కుక్కలు

### ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్



**మహబూబ్‌నగర్, నినాదం:**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీనిపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆరఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టడంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. విచారణ అనంతరం బాధ్యులైన నలుగురిని వైద్యారోగ్య శాఖ కమిషనర్ సస్పెండ్ చేసింది. జడ్చర్ల మండలం నాగసాలకు చెందిన భీమేశ్ (32) ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడు.

## అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్ట్



- జల్‌జీవన్ తదితర పనులపై చర్చ
- సిఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

**అమరావతి, నినాదం:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం భేటీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం ▸▸తరువాయి 2లో

వేసవి డిమాండ్‌కు అనుగుణంగా

## విద్యుత్ ప్రణాళిక

### ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, నినాదం:**మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

2

**ఖమేనీ హత్యపై మౌనమెందుకు?** | మోడీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ

2

## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ`మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ`మెయిల్ పంపినట్లు సమాచారం.ఈ `మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

## జంట హత్య కలకలం

ఈ క్రమంలో లత తన తల్లి లక్ష్మి ఇంట్లో ఉంటోంది. సోమవారం అర్ధరాత్రి అత్తగారింటికి వెళ్లిన సీతారామరాజు.. లత, లక్ష్మిలను కిరాతకంగా నరికి చంపాడు. కుటుంబ విభేదాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన మొదటి భార్యతో పాటు అత్తను కత్తితో నరికి హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. జననివాస ప్రాంతాల్లో ఈ ఘటన జరగడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. చోడదాసి సీతారామరాజు తన మొదటి భార్య లత (30), అత్త గుమ్మడి లక్ష్మి (50)పై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం నేరానికి ఉపయోగించిన కత్తిని గోదావరిలో పడేసి సీతానగరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. 15 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్న సీతారామరాజు, లతలకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా కొంతకాలంగా విడిగా ఉంటున్నప్పటికీ.. ఒకే వీధిలో నివసిస్తున్నారు. నిందితుడు సీతారామరాజు ప్రస్తుతం మరో మహిళను వివాహం చేసుకున్నాడు. భార్యపై అనుమానమే ఈ ఘటనకు కారణమని పోలీసులు తెలిపారు. నిందితుడు గతంలోనూ ఓ హత్య కేసులో జైలుకెళ్లి వచ్చినట్లు చెప్పారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

దీంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. సోమవారం నాడు ఐశ్వర్య కుటుంబసభ్యులు ఆమెను తీసుకొచ్చి అత్తారింట్లో వదిలేసి వెళ్లారు. కానీ అదే రోజు రాత్రి ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపిరాడకుండా చేసి ఐశ్వర్య చంపేసింది. అనంతరం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ విషయం తెలిసి బంధువులు కూడా అక్కడకు చేరుకున్నారు. ఈ క్రమంలో మార్చురీలో కుక్కల శబ్దం రావడంతో దగ్గరికి వెళ్లి చూసిన బంధువులకు ఓ కుక్క మృతదేహాన్ని పీక్కుతినడం కనిపించింది. కుటుంబీకులు ఈ ఘటనను వీడియో తీసి, సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఇంత ఘోరమైన పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతదేహాలను భద్రపరచడానికి ఫ్రీజర్లు లేకపోవడం, సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగినట్టు తెలుసింది. దవాఖాన వైద్యులు, సిబ్బంది వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలి

ధార్మిక సంస్థల్లో కఠినమైన పాలసీలు తీసుకురావటం ద్వారానే లడ్డూ కల్తీ లాంటి సమస్యలు ఆగుతాయని స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నిజాయితీగా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని, శ్రీలక్ష్మి చేసిన చిన్న తప్పిదం వలన ఆమె కెరీర్ దెబ్బతిందన్నారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రలోభాలకు లొంగడంతోనే వ్యవస్థలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ లో జరిగిన దుర్ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని నారాయణ పేర్కొన్నారు. కల్తీ పాలు తాగటం వలన ప్రజలు చనిపోతున్నారని, డెయిరీలపై ప్రభుత్వ నియంత్రణ ఏమైందని ప్రశ్నించారు. నక్సలైట్లను చంపవచ్చు కానీ నక్సలిజాన్ని అంతం చేయలేరన్నారు. పేదరిక నిర్మూలన జరిగితే నక్సలిజం అవసరమే రాదన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను అణగదొక్కాలని అవినీతి మరక అంటించారని ఆరోపించారు. ప్రధాని మోడీ, అమిత్ షా కనుసన్నల్లోనే సీబీఐ పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు ఆరు వేల కోట్లు ఉన్నాయని.. రెండు వేల కోట్లు విడుదల చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ కేసును సీఎం చంద్రబాబు మధ్యవర్తిత్వానికి అప్పగించాలని నారాయణ కోరారు. అమెరికాకు ఎవరు ఎదురు తిరిగినా వారిపై ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడులకు దిగడం దారుణమని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల యుద్ధం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇరాన్ తన స్వయం ప్రతిపత్తిని కాపాడుకునే ప్రయత్నంగా యుద్ధం చేస్తుందన్నారు. దురాక్రమణ చేసేందుకే పలు కారణాలు చూపి యుద్ధం ప్రారంభించిందని అమెరికాపై మండిపడ్డారు. ప్రధాని మోడీ చొరవ తీసుకుని ప్రపంచ దేశాల సమన్వయంతో ట్రంప్‌తో మాట్లాడి యుద్ధం ఆపేలా ప్రయత్నం చేయాలని కోరారు.

## అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్ట్

, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పనుల గురించి సీఎంకు డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లు నిర్మించడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని ఇరువురు చర్చించారు. నీటిపారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడిక తీత అంశాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. వేసవిలోనే పూడిక తీత పనులు చేపట్టి.. రైతులు పంటలు వేసేలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట' వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు.

## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండిపోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

## అమెజాన్ డేటా సంటర్లపై డ్రోన్ దాడి

**ధృవీకరించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్**

టెహ్రాన్ : అమెరికా` ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతీకారంగా పశ్చిమాసియాపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ క్రమంలో అక్కడి అమెజాన్ డేటా సెంటర్‌లపై డ్రోన్ దాడులు జరిగినట్లు వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ దాడులు నిజమేనని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ధ్రువీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని తమ రెండు డేటా సెంటర్లను డ్రోన్‌లు నేరుగా ఢీకొట్టాయని అమెజాన్ పేర్కొంది. దీంతో పశ్చిమాసియాలోని కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ సర్వీసుల్లో అంతరాయం కలిగినట్లు తెలిపింది. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్ సమీపంలో జరిగిన దాడి వల్ల మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో ఉద్యోగులు ఎవరైనా గాయపడ్డారా? లేదా? అనే విషయం గురించి సంస్థ స్పష్టం చేయలేదు. సర్వీసుల పునరుద్ధరణకు తమ సిబ్బంది స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పింది.

# ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లాలు వీడి రావద్దు



మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు.

కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన` ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన`ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో 99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక నిర్వహించనున్నట్లు తెలిపింది. 10 వివిధ థీమ్‌లతో శాఖల వారీగా 99 రోజుల కార్యక్రమం ఉంటుందని వివరించింది. మొదటి థీమ్‌లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ , రెండవ థీమ్‌లో ఆరోగ్యం 3లో అరైవ్.. అలైవ్, 4లో సంక్షేమం , 5లో పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట, 6లో రైతు సంక్షేమం.. వ్యవసాయంపై కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. 7లో విద్య, 8లో యువత.. క్రీడలు, 9లో మహిళలు , 10వ థీమ్‌లో పర్యావరణంపై సమావేశాలు జరుగుతాయని తెలిపారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు , 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలుంటాయని వివరించింది. ప్రజా పాలన`ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను తయారు చేశామని వెల్లడించింది.

## ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయండి

**కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు**

ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.



# యుద్ధంవేళ.. ఇరాన్‌లో భూకంపం



గెరాష్ సమీప ప్రాంతంలో భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించారు. ఈ భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం, ప్రాణ నష్టం గురించి వివరాలు బయటకు రాలేదు. కాగా, మరోవైపు ఇరాన్‌పై అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 800 కిలోమీటర్ల దూరంలో ఉన్న కెర్మాన్ వైమానిక స్థావరంపై జరిగిన దాడిలో కనీసం 13 మంది ఇరాన్ సైనికులు మరణించారని స్థానిక మీడియా వెల్లడించింది. మరోవైపు ఇరాన్ కూడా గల్ఫ్ దేశాల్లోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణి దాడులు చేస్తోంది.

### ముగ్గురు భారత నావికుల మృతి

పశ్చిమాసియా ఘర్షణల్లో ఇప్పటివరకు భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడించింది. ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ కార్యకలాపాలకు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాలని.. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారం.. భారత జెండా ఉన్న నౌకలను బంధించినట్లు ఎటువంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ నావికులకు తక్షణ సాయం అందించడానికి.. వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యుద్ధం వల్ల ప్రభావితులైన భారత నావికులతో ఈ బృందంలోని అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతారన్నారు. నావికుల కుటుంబాలు, షిప్పింగ్ కంపెనీలు, ట్రేడ్ యూనియన్లు, విదేశాలలో ఉన్న భారతీయ మిషన్లు, సంబంధిత పోర్ట్ అధికారులతోనూ ఈ బృందం సమన్వయం చేసుకుంటుందన్నారు.



ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

### మోడీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ

ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బడ్జెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

### తెలంగాణలో అప్పు చేయకుండా

# పూటగడవని స్థితి

ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు.ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బడ్జెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్` నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆరఆర్ ` ఆరఆరఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి ` మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ ` ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్`కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆరఆర్ ` ఆరఆరఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్దిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆరఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

### మూసీ ఒడ్డున భారీ

# అక్రమ నిర్మాణం

**నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్నా**

**కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు**

**హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న**

హైదరాబాద్, : హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అంతకుముందు మూసి నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని మూసీ నదిని ఆక్రమించి శ్రీ ఆదిత్య లగ్జరీ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ సాగుతోందని ఆమె మండిపడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రాజెక్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సామాన్యుల ఇళ్లను తొలగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ భారీ వెంచర్‌ను ఎందుకు చూడటంలేదని ఆమె నిలదీశారు. పేదల గూడు చెడగొట్టే హైడ్రా అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, కేవలం పేదలపైనే ప్రతాపం చూపడం సరికాదని కవిత హితవు పలికారు. రియల్ ఎస్టేట్ మాఫియా అండతోనే ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. సామాన్యుల పక్షాన నిలబడి తమ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కవిత స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె గుర్తు చేశారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, కాపర్ కాయిల్స్ టార్గెట్... ఏడుగురు నిందితుల అరెస్టు
## ముగ్గురు పరారీ.... వివరాలు వెల్లడించిన సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం):**
జిల్లాలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, కాపర్ కాయిల్స్ టార్గెట్ గా వరుస చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ హాల్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలను వెల్లడించారు. ఈ ముఠాకు చెందిన పలువురు దొంగిలించిన బైక్ పై తిరుగుతూ రాగి వైర్లు ఉండే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను పగటిపూట రెక్కి నిర్వహించే వారని తెలిపారు. రాత్రి సమయంలో వచ్చి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్లను దొంగిలించుకుపోయేవారని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా లోని బైంసా, బాసర, కుంటాల, నర్సాపూర్ తో పాటు నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్, నవీపేట్, బోధన్ రూరల్, ఎడపల్లి, నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో వరుసగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను ధ్వంసం చేస్తూ అందులోని రాగి తీగలను దొంగిలించి వాటిని విక్రయిస్తూ అక్రమ డబ్బులు సంపాదించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ ముఠాను పట్టుకునేందుకు నిజామాబాద్ జిల్లా పోలీసులు





విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. అందుకోసం నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్ పర్యవేక్షణలో నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నవీపేట్ ఎస్ ఐ శ్రీకాంత్, మాక్లూర్ ఎస్ ఐ లు యాదగిరి గౌడ్, రాజశేఖర్, నిజామాబాద్ ఐదవ టౌన్ ఎస్ ఐ గంగాధర్ తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరారీలో ఉన్న ఈ అంతర్ రాష్ట్ర ముఠాలు పట్టుకున్నట్లు సీపీ పేర్కొన్నారు. ఈ ముఠాకు చెందిన అఫ్జల్ ఖాన్, అర్బాజ్ ఖాన్, అన్సార్, షేక్ తాహెర్, సిద్దిక్ ఖాన్, మమ్మద్ అప్సర్, మహేబూబ్ ఖాన్, షేక్ ఆరిఫ్, మహమ్మద్ రాజా, బోర్గే బాలాజీ అను 10 మంది ముఠా సభ్యులను గుర్తించినట్లు తెలిపారు. ఈ ముఠాతో సంబంధం ఉన్న ఏడుగురిని ప్రస్తుతం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా అన్సర్, షేక్ తాహెర్, సిద్దిక్ ఖాన్ అను ముగ్గురు నిందితులు పరాయిల్లో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన ఏడుగురు నేరస్తుల వద్ద నుండి 1.20 క్వింటాళ్ల కాపర్ కాయిల్స్, రూ.2 లక్షల 75 వేల నగదు, రెండు దొంగిలించిన ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో రిక్షా తో పాటు చోరీలకు వినియోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు. ఈ ముఠాను పట్టుకునేందుకు కృషిచేసిన సిబ్బంది ఏఎస్ఐలు గఫార్, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్, కానిస్టేబుళ్లు రాజారెడ్డి, సందీప్ ,అబ్బులు, శ్రీకాంత్ గౌడ్, దత్తాత్రేగౌడ్, నాగరాజు, శంకర్, సాయిలు, రామకృష్ణ, సచిన్ ను ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య అభినందించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఏసీపీ ప్రకాష్ యాదవ్, సీఐ శ్రీనివాస్ ఎస్ఐలు శ్రీకాంత్ యాదగిరి, గంగాధర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

### మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఘనంగా హోలీ వేడుకలు

**మధిర, మార్చి 3(నినాదం):**
మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబారుపేట చెరువు స్విమ్మింగ్ ఘాట్ వద్ద హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందంగా హోలీ శుభాకాంక్షల ను ఒకరికి ఒకరు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ సోదర భావాన్ని, ఐక్యతను తెలియజేస్తుందని వివరించారు. సమాజంలో అందరూ ఆనందంగా ఐక్యతగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సభ్యులు, యువకులుఅందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ పండుగ సందర్భంగా స్విమ్మర్స్ అందరికీ లక్కిరెడ్డి శ్రీనివాస రెడ్డి, లక్కిరెడ్డి అమ్మడు స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో చుక్కా రాంబాబు, చల్లా సత్యనారాయణ, గండ్లూరి రాంబాబు, పల్లపోతు ల ప్రసాద రావు, ఊటుకూరు భాస్కరరావు, జింకల కోటేశ్వర రావు, లింగంపల్లి అప్పారావు, ఆవుల సంతోష్, ఆదూరి అబ్రహం, కొలగాని ప్రసాద్, శీలం శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఆర్, వనమా కిరణ్, గొల్లపల్లి శ్రీనివాసచారి, మిడ్ స్ట్రీట్ అనీఫ్, వంగవీటి రాజశేఖర్, వట్టే సైదులు, వందనపు శ్రీనివాసరావు, మేకల ఉపేందర్, సముద్రాల ఉపేంద్ర, చిట్యాల శేషు, శ్రీశైలం, చలువాది వరుణ్, ఫైర్ పిచ్చిరెడ్డి, ఎస్బిఐ రాజశేఖర్ రెడ్డి, కొత్తూరు నరసింహారావు, టీచర్ అజయ్, కోలా ప్రసాద్ వెంకన్న, అర్జున్, మణిదీప్, శేఖర్ రెడ్డి అబ్బాయిలు, ఆవుల శాన్వి, బంటి తదితరులు పాల్గొన్నారు.



### మధిర మండలం ఇల్లూరు గ్రామంలో
# 100 ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు

**మధిర, మార్చి 3 (నినాదం):**
మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి నిధులతో అతి తక్కువ విద్యుత్తుతో వెలిగే అధునాతన ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు మధిర మండలం ఇల్లూరు గ్రామంలో జరిగింది. ఈ వీధి దీపాల ఏర్పాటుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనంద రావు నిధులను సాధించడంలో చేసిన కృషి పట్టుదల అమోఘం. తొలి విడతలో భాగంగా మధిర మండలంలో ని ఇల్లూరు గ్రామంలో సుమారు 100 ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మధిర ఎంపీడీవో బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం. పి. ఓ. టీవీ ఎల్ ఎన్ శాస్త్రి ఎల్ఈడి వీధి దీపాలను అధికారికంగా ప్రారంభించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ వీధి దీపాల ఏర్పాటు ముస్లిం కాలనీ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, సెక్రటరీ, వార్డు సభ్యులు, గ్రామ



పెద్దలు, ముస్లిం కాలనీ నివాసితులు, మరియు ఇల్లూరు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లూరు గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం నిధులను మంజూరు చేసినందుకు నెంబర్ ఆఫ్ పార్లమెంట్ రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

### ఏరుగట్ల పాఠశాలలో అభివృద్ధి పనులకు
# భూమి పూజ చేసిన ప్రజాప్రతినిధులు

**ఆర్మూర్, మార్చి 3 (నినాదం):**
బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో గల జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల, సౌకర్యార్థం స్థానిక సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి లు మంగళవారం రోజున ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలల నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, భూమి పూజ చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉపేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 16 లక్షలు మంజూరు కావడంతో, స్థానిక సర్పంచ్ ఉపేందర్, ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి లు చర్చించి విద్యార్థుల సౌకర్యార్థం



మూత్రశాలలు నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయమని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం పేర్కొన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, ఉపాధ్యాయుల బృందం సభ్యులు తోకల వంశీ, నవీన్,మన్నన్, విట్టల్, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



### ఆధునిక పద్ధతులలో సాగు చేసే విధానంపై
# రైతులకు అవగాహన

**ఆర్మూర్, మార్చి 3 (నినాదం):**
బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలంలోని మెండోరా గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ రైతులకు పంటల ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి అధికారులకు మాట్లాడుతూ, తడి పొడి విధానం ద్వారా యాజమాన్యం, నేరుగా వరి విత్తడం, భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఆధారంగా, పంటల సాగు విధానంపై, ఎరువుల వాడకం వినియోగంపై లాంటి పద్ధతులను రైతులకు వివరించారు. నూతన సాగు పద్ధతుల ద్వారా రైతులు పలు పంటలను సాగు చేయడం వల్ల పెట్టుబడి తగ్గడమే కాకుండా, కూలీల ఖర్చు తగ్గుతుందని, తక్కువ నీటి వినియోగం, పర్యావరణ పరిరక్షణ, సీడ పీడల నివారణ, అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ పెసిలిటేటర్ నక్క హరీష్, దినేష్ లు రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# 4న జల్లాపురంలో పల్లె దుకాణం ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా పాల్గొననున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు

**గద్వాల ప్రతినిధి మార్చి 3( నినాదం)**
జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో లక్కిరెడ్డి కరుణాకర్ రెడ్డి మరియు సురవరం సూర్య వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లె దవఖానను ప్రారంభించనున్నారు. జల్లాపురం గ్రామంలో రెండు సంవత్సరాల క్రిందట ప్రభుత్వ పల్లె దవాఖానను పూర్తి కట్టడాలతో నిర్మాణం చెయ్యడం జరిగింది. పల్లె దవాఖానా ప్రారంభం చేయకపోవడంతో వైద్య అధికారి గ్రామ ఇన్చార్జి అయిన ఏఎన్ఎం ప్రసన్నకుమారి గ్రామ ఆశ వర్కర్లకు సరైన సౌకర్య గదులు లేకపోవడంతో అనారోగ్య పరిస్థితులకు గురైన బాధితులకు సరైన చికిత్స అందించలేకపోతున్నాము అని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు శాంతకుమార్ , బోరెడ్డి రామ్ ప్రసాద్ రెడ్డి దృష్టికి వైద్య సిబ్బంది తీసుకెళ్లడంతో శాంతకుమార్ , రామ్ ప్రసాద్ రెడ్డి గ్రామ పెద్దలైన మాజీ నీటి సంఘం అధ్యక్షులు లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి ఆదేశాల మేరకు మే 5 27వ తేదీ 2025 నాడు జిల్లా కలెక్టర్ సంతోష్ కి మరియు జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింగరావు కి సోమవారం నాడు ప్రజావాణిలో పలు మార్లు వినతిపత్రం అందజేయడం జరిగింది.జల్లాపురం గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ పల్లె దవాఖానాను ప్రారంభం చేయవలసిందిగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అల్లంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే విజయ్ జిల్లా కలెక్టర్ తో జిల్లా డిఎంహెచ్ఓ తో మాట్లాడటం జరిగింది.జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింగరావు స్పందించి జిల్లా వైద్యశాఖ డిఎంహెచ్ఓ సిద్దప్ప తో మరియు నూతన డిఎంహెచ్ఓ సంధ్యా తో మాట్లాడి వెంటనే జల్లాపురం గ్రామంలో ఉన్న పల్లె దవాఖానను ప్రారంభోత్సవం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.4వ తేది న జల్లాపురం గ్రామ పల్లెదావకాన ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్న లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి సురవరం సూర్యావర్ధన్ రెడ్డి తెలిపారు.

# హోలీ సంబరాల్లో విషాదం

## గోదావరిలో మునిగి ఇద్దరు వ్యక్తులు గల్లంతు
## గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు




**మణుగూరు మార్చి 3 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మంగళవారం జరిగిన హోలీ సంబరాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాత మణుగూరు గోదావరి వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో హోలీ సంబరాల్లో రంగులు చల్లుకుని కేరింతల కొడుతూ, గోదావరిలో స్నానానికి వెళ్లి గుండి నాగేశ్వరరావు (40) పద్దం ప్రసా సీఎండ్ (35) ఇద్దరు సింగరేణి ఉద్యోగులు గోదారిలో మునిగి గల్లంతయినట్లు సమాచారం పోలీసులకు అందింది. మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి, సిఐ నాగబాబు, ఆధ్వర్యంలో మల్లెపల్లి గోదావరి వద్ద జాలర్లు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మల్లెపల్లి వాటర్ ట్యాంక్ దగ్గర గోదావరి నదిలో నదీ ప్రవాహము ఎక్కువగా ఉండటంతో నదిలో గల్లంతవ్వడంతో పరిసర ప్రాంతాల్లో వ్యక్తులు ఆచూకీ లభించలేదు. జాలర్లు అంచనా ప్రకారం గోదావరి నదిలో దిగిన ఇద్దరు వ్యక్తులు నదీ ప్రవాహానికి దిగువ ప్రాంతానికి కొట్టుకొని వెళ్లి ఉండవచ్చునని జాలర్లు మర బోట్లు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం హోలీ పండుగ సందర్భంగా పోలీసులు గోదావరి నది వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎక్కడో ఒక దగ్గర ఏదో ఒక సందర్భంలో విషాదం చోటు చేసుకుంటేనే ఉంది. ఉదయం నుంచి మణుగూరు పట్టణంలో హోలీ సంబరాల్లో రంగులు చల్లుకుని కేరింతలు కొడుతూ సంబరాలు చేసుకున్న కొద్ది క్షణాల్లోనే విషాదం చోటు చేసుకోవడం సింగరేణి ఉద్యోగుల హృదయాలను కలిసివేసింది. సంబరాల్లో అతి ఉత్సాహము? లేక నిర్లక్ష్యమా ఇద్దరి యువకులు గోదావరి గల్లంతవ్వటం సింగరేణి ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటి వరకు గల్లంతైన యువకులు ఆచూకీ లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. గోదావరి నది తీరం వద్ద కుటుంబ సభ్యులు ఆర్తనాధాలతో రోదన హృదయ విదారకంగా మారి పోయింది.

### భూదాన్ నిర్వాసితులను
# ఇండ్లలోకి పంపే వరకు పోరాటం చేస్తాం

**ఖమ్మం, మార్చి 3 (నినాదం):**
ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూమిలో నిరాశ్రయులైన బాధితులను అంబేద్కర్ భవన్లో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజు పరామర్శించినారు .వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కూల్చబడిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యంగా ఉండాలని అన్నారు . బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ ఎస్సీ ఎస్ టి రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహరాజ తెలియజేశారు . అగ్రవర్ణ ఆధిపత్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు నిలవా నీడ లేకుండా చేసిన ప్రభుత్వం దోషిగా నిలబడిందని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పొడకంటి రాంబాబు , ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు , కో కన్వీనర్లు జక్కుల రాజేష్ , కటకం వెంకటలక్ష్మి , వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి , ఆంటోనీ సురేష్ , కొర్లపాటి వీర రాఘవులు , నాగేశ్వరావు , నర్ల శేషయ్య ముదిరాజ్ , రావుల హనుమంతరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .






# భూదాన్ భూమి బాధితులకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఖమ్మం, మార్చి 3 (నినాదం):**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూధన భూమిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశం ప్రకారం మంగళవారం ఐ టి డి ఎ కార్యాలయంలో తాత్కాలిక గా బాధితులకు అధికారులు వసతి లు కల్పించిన విషయం విధితమే. కాగా వారికి ఆ ప్రాంతంలో ఉంటున్న బాధితులకు బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పి, పేదల ఇల్లు లాక్కొని బడా బాబులకు కట్ట పెడతానికి రేవంత్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సుడ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పువ్వాడ వ్యక్తిగత కార్యదర్శి రవి కిరణ్, నగర టిఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే ఉప్పల గోపాల రెడ్డికి
# ఘన నివాళి

**గద్వాల ప్రతినిధి మార్చి3 (నినాదం)**
గద్వాల మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు ఉప్పల గోపాల్ రెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గద్వాలలో రాయల్ లాడ్జ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహమునకు పూలమాలలు వేసి వారి మనవడు సిద్దార్థ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,రవి రెడ్డి,రిషి రెడ్డి సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మోహన్ రావు,వైండింగ్ రాములు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, నూర్ అహ్మద్, అచ్చన్న గౌడ్ జితేందర్ రెడ్డి. . భీమ్సేన్ రావు విజయ్, మేనేజర్ రమేష్ గౌడ్ మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.హమాలి నాయకులు,వర్కర్స్ కు వారి కుటుంబ సభ్యుల మధ్య పండ్లు పలహారాలు పంచడం అయినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకీర్తిశేషులు గోపాల్ రెడ్డి 1967, 1985 సంవత్సరములలో రెండు పర్యాయములు శాసనసభ్యులుగా ఎన్నికైనారనీ ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ఆర్టీసీ



ఆయన హయాంలోనే నిర్మాణం అయినదన్నారు.నీతిగా నిజాయితీగా పాలన సాగించిన ఉప్పల గోపాల్ రెడ్డి కి ఘనమైన నివాళులు అర్పించడమైనది.

### ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు
# అర్హత సాధించిన విద్యార్థులు

**ఆర్మూర్, మార్చి 3 (నినాదం):**
బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని స్థానిక శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు భూక్యా రామ్ చరణ్ ,మైలరం మన్విత్ ,దేగవత్ అశ్వంత్ అనే విద్యార్థులు శనివారం రోజున వెలువడిన ఆల్ ఇండియ సైనిక్ స్కూల్ ఫలితాలలో శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాలకు చెందిన ఈ ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు. ఈ సందర్భంగా శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాలలో సైనిక స్కూలుకు అర్హత సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యాం, కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మంద శ్రీనివాస్, ఉపాధ్యాయులు జాగర్ల




పవన్ కుమార్, సుంకరి సురేష్, నకుల్, పాఠశాల సిబ్బంది సైనిక స్కూల్ కు అర్హత సాధించిన విద్యార్థులకు మెమొంటోళ్లు అందించి, సన్మానించి అభినందించారు. సైనిక స్కూల్ కు ఎంపిక అయిన విద్యార్థులు, సైనిక స్కూల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరి, ఉన్నత పదవులు చేపట్టి దేశానికి సేవ చేయాలన్నారు.



### జాతీయ వాలీబాల్ క్రీడల పోటీలలో పాల్గొన్న విద్యార్థికి
# గౌడ సంఘం నాయకుల సన్మానం

**ఆర్మూర్, మార్చి 3 (నినాదం):**
బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్య అభ్యసిస్తున్న మనీష్ గౌడ్ అనే విద్యార్థి తెలంగాణ వాలీబాల్ టీం నుండి జాతీయ స్థాయిలో వాలీబాల్ క్రీడలలో ఆడేందుకు ఎంపికై ఇటీవల కలకత్తాలో జరిగిన జాతీయస్థాయి వాలీబాల్ క్రీడలలో విద్యార్థి పాల్గొని తిరిగి ఎర్రగడ్డ గ్రామానికి విచ్చేసిన నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన గౌడ సంఘం, మండల గౌడ సంఘం నాయకులు మనీష్ గౌడ్ అనే విద్యార్థికి ఘనంగా సన్మానించి అభినందించారు. అభినందనలు కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మగ్గిడి వెంకటేష్ గౌడ్, నాగరాజ్ గౌడ్, హరీష్ గౌడ్, సంపత్ గౌడ్, సాంబ గౌడ్, గౌడ సంఘ సభ్యులు జాతీయస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న మనీష్ గౌడ్ అనే విద్యార్థిని ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యతో పాటు క్రీడలలో ఉన్న స్థాయిలో రాణించేందుకు మరింత పట్టుదలతో కృషి చేయాలని వారు సూచించారు.

నేడు టీ20 వరల్డ్ కప్

# మొదటి సెమీఫైనల్

## సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య పోరు

టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెమీఫైనల్ సమరం మరికొన్ని గంటల్లో మొదలుకానుంది. నేడు కోల్‌కతాలోని చారిత్రాత్మక ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు మొదటి సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. సాధారణంగా క్రికెట్‌లో భారత్–పాకిస్థాన్ రైవల్రీ గురించి అందరూ గొప్పగా చెప్పుకుంటారు. కానీ, టీ20 వరల్డ్ కప్ చరిత్రలో కివీస్ వర్సెస్ ప్రొటీస్ మధ్య ఉన్న రికార్డులు చూస్తే ఎవరికైనా ఫ్యూజులు ఎగిరిపోవాల్సిందే. గణాంకాల ప్రకారం.. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఈ రెండు జట్లు ఇప్పటివరకు 5 సార్లు ముఖాముఖి తలపడ్డాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ ఐదు మ్యాచ్‌ల్లోనూ సౌతాఫ్రికానే విజయం వరించింది. ఒక్కసారి కూడా న్యూజిలాండ్ గెలవలేకపోయింది. ఈ సెమీఫైనల్‌లో గెలవాలంటే న్యూజిలాండ్ కేవలం సౌతాఫ్రికాతోనే కాదు, ఆ భయంకరమైన చరిత్రతో కూడా పోరాడాల్సి ఉంటుంది. ఒకవైపు చోకర్స్ ముద్ర పోగొట్టుకోవాలని సౌతాఫ్రికా, మరోవైపు ఐసీసీ టోర్నీల్లో సెమీస్ గండం దాటాలని కివీస్ పట్టుదలతో ఉన్నాయి. ప్రస్తుత టోర్నీలో సౌతాఫ్రికా



ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అన్–బీటన్ టీమ్‌గా సెమీస్‌కు రావడం విశేషం. వీరి మధ్య పోరు 2007లో మొదలైంది. తొలి వరల్డ్ కప్‌లో సౌతాఫ్రికా 6 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసింది. ఆ తర్వాత 2009లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 1 పరుగు తేడాతో, 2010లో 13 పరుగుల తేడాతో, 2014లో కేవలం 2 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఉత్కంఠభరిత విజయాలను అందుకుంది. ఇక ప్రస్తుత 2026 వరల్డ్ కప్ గ్రూప్ దశలో తలపడినప్పుడు కూడా 7 వికెట్ల తేడాతో ప్రొటీస్ జట్టు ఈజీగా గెలిచేసింది. దీన్ని బట్టి చూస్తే న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికాకు ఉన్న ఆధిపత్యం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. అయితే, ఈ సెమీఫైనల్ పోరులో న్యూజిలాండ్ తక్కువ అంచనా వేయలేం. కేన్ విలియమ్సన్ నేత త్వం లోని బ్లాక క్యాప్స్ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఒత్తిడిని జయించి చరిత్రను తిరగరాయాలని వారు భావిస్తున్నారు. మరోవైపు ఐడెన్ మార్క్రామ్ సారథ్యంలోని సౌతాఫ్రికా జట్టు అత్యుత్తమ ఫామ్‌లో ఉంది. ముఖ్యంగా వారి బౌలింగ్ విభాగం ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తోంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందనే వార్తల నేపథ్యంలో, ఇరు జట్ల స్పిన్ వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. మరి రేపు రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ పోరులో కివీస్ పగ తీర్చుకుంటుందా లేక సౌతాఫ్రికా తన జైత్రయాత్రను కొనసాగిస్తుందా అనేది వేచి చూడాలి.

# అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఇప్పుడు భారత్ తరఫున అత్యంత విజయవంతమైన టీ20 ఇంటర్నేషనల్ కెప్టెన్‌గా అవతరించాడు. మ్యాచ్ గెలుపు శాతం ( విషయంలో సూర్య మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను అధిగమించాడు. మార్చి 1, 2026 నాటి గణాంకాల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ 50 టీ20× మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించి 40 మ్యాచ్‌ల్లో విజయం సాధించాడు. సూర్య గెలుపు శాతం 81.25%. కనీసం 50 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేసిన ఏ భారత కెప్టెన్ కంటే కూడా ఇది అత్యుత్తమం. మరోవైపు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 62 మ్యాచ్‌ల్లో 50 విజయాలు నమోదు చేయగా, గెలుపు శాతం 79.83 గా ఉంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ తన మొదటి 46 మ్యాచ్‌ల్లో 37 విజయాలు నమోదు చేసింది. సూర్య ఆలోచనా విధానం, వ్యూహాలతో పాటు రోహిత్ సెట్ చేసిన టీమ్ జట్టుకు కొత్త గుర్తింపును ఇచ్చాయి. ప్రస్తుతం ఇండియాను 2026 టీ20 వరల్డ్ కప్ సెమీ ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. గ్రూప్ స్టేజ్, సూపర్–8లో జట్టు ప్రదర్శన అభిమానులను ఆకట్టుకుంది. ఇతర కెప్టెన్ల విషయానికి వస్తే, విరాట్ కోహ్లీ 50 మ్యాచ్‌ల్లో సుమారు 64 శాతం విజయాలు సాధించారు. ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత్ 72 మ్యాచ్‌లు ఆడగా, అందులో గెలుపు శాతం 59.28 గా నమోదైంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌత్ ఆఫ్రికా వంటి పటిష్ఠ జట్లపై సిరీస్ విజయాలను అందుకుంది. అంతే కాకుండా టీ20 ఫార్మాట్లో జరిగిన 2025 ఆసియా కప్ టైటిల్‌ను కూడా భారత్ సూర్య నేత త్వంలోనే కైవసం చేసుకుంది. 50 మ్యాచ్‌ల్లో 40 విజయాలు నమోదు చేయడం ద్వారా అఫ్గానిస్తాన్ మాజీ కెప్టెన్ అస్గర్ అఫ్గాన్ రికార్డును కూడా సూర్యకుమార్ సమం చేశాడు. మొత్తం విజయాల సంఖ్య పరంగా రోహిత్ శర్మ ఇప్పటికీ ముందే ఉన్నారు. ఆయన టీ20×లలో భారత్‌కు 50 విజయాలను అందించాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను కూడా భారత్ కు అందించిన కెప్టెన్‌గా ధోనీ తరువాత రోహిత్ నిలిచాడు. ఆ తర్వాత ఆయన ఈ ఫార్మాట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా సైతం టీ20 వరల్డ్ కప్ విజయం తరువాత ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే గెలుపు శాతం పరంగా చూస్తే భారత్ తరఫున సూర్య కుమార్ యాదవ్ అందరి కంటే ముందున్నాడు. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాంట్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ లో నెగ్గిన జట్టు టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు దూసుకెళ్తుంది. కోల్‌కతాలో మార్చి 4న జరిగే మరో సెమీఫైనల్లో నెగ్గిన జట్టు తొలి ఫైనలిస్ట్ అవుతుంది. ఇప్పటివరకూ న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు టీ20 వరల్డ్ కప్ సాధించలేదు.





SPORTS

### సెమీస్‌కు ముందు టీమిండియాకు

# సానుకూల అంశాలు

## క్రికెట్ టీ20 వరల్డ్ కప్

20 ప్రపంచకప్ 2026 ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. వెస్టిండీస్‌పై అద్భుత విజయం సాధించి టీమిండియా సెమీఫైనల్‌లోకి అడుగు పెట్టింది. మార్చి 5వ తేదీన ముంబైలోని చారిత్రాత్మక వాంఖడే స్టేడియంలో భారత్ తన సెమీఫైనల్ పోరును ఇంగ్లాండ్‌తో తలపడనుంది. వరుసగా మూడోసారి ఈ రెండు జట్లు సెమీఫైనల్‌లో తలపడడం విశేషం. 2022లో ఇంగ్లాండ్ భారత్‌ను ఓడించి కప్ గెలుచుకోగా, 2024లో భారత్ ఇంగ్లాండ్‌ను ఓడించి కప్ కైవసం చేసుకుంది. ఇప్పుడు 2026లో కూడా ఈ రెండు జట్లు తలపడుతుండడం ప్రపంచకప్ చరిత్రలో ఒకే ప్రత్యర్థితో వరుసగా మూడు సెమీఫైనల్స్ ఆడడం అరుదైన అంశంగా నిలిచింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఐదు గుడ్ న్యూస్‌లు ఉన్నాయి. మొదటిది, స్వదేశంలో టీ20 ప్రపంచకప్ గెలవని రికార్డును బద్దలు కొట్టడానికి, అలాగే వరుసగా రెండు టైటిల్స్ సాధించడానికి టీమిండియా రెండు అడుగుల దూరంలో ఉంది. ఫైనల్‌కు చేరి గెలిస్తే, ఈ అరుదైన ఘనతను సాధించిన జట్టుగా టీమిండియా నిలుస్తుంది. రెండోది, కొంతకాలంగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడిన సంజూ శాంసన్, వెస్టిండీస్‌పై 97 పరుగులు చేసి కీలక సమయంలో ఫామ్ అందుకున్నాడు. ఇది జట్టుకు గొప్ప శుభ పరిణామం. మూడోది, బ్యాటింగ్ ఆర్డర్‌లో తిలక వర్మ ఐదో స్థానంలో వచ్చి అద్భుతంగా రాణిస్తున్నాడు. గతంలో మూడో స్థానంలో ఆడిన తిలక, ఐదవ స్థానంలో రావడంతో జట్టుకు బాగా కలిసి వచ్చింది. జింబాబ్వేతో మ్యాచ్‌లో పవర్ హిట్టింగ్‌తో 44 పరుగులు చేయగా, వెస్టిండీస్‌పై కీలక మ్యాచ్‌లో స్కోర్‌బోర్డు నెమ్మదిగా ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చి ఒక్కసారిగా పరుగులు వేగం పెంచాడు. మధ్య ఓవర్లలో టీమిండియాకు ఇది అద్భుతంగా సెట్ అయింది. నాలుగోది, వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌పై గతంలో టీమిండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐదోది, ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు లేకపోవడం, ఒకవేళ వర్షం వచ్చినా రిజర్వ్ డే ఉండటం టీమిండియాకు కలిసి వచ్చే అంశాలు. ఈ సానుకూల అంశాలు ఇంగ్లాండ్‌పై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకోవడానికి భారత జట్టుకు తోడ్పడనున్నాయి.



తాడిచెర్ల ఎమ్మార్ ఓపెన్ కాస్ట్

## దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు

**మల్హార్, మార్చి 3 (నినాదం):**

మల్హార్ మండల రావులపెల్లి గ్రామంలో తాడిచెర్ల ఎమ్మార్ ఓపెన్ కాస్ట్ నుండి నిత్యం వందల సంఖ్యలో బొగ్గు లారీలు వెళుతున్నాయి దీంతో గ్రామంలో దుమ్ము ధూళి లేచి తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నాయని దుమ్ము తో శ్వాస కోశ ఇబ్బందులు అస్తమా ఉన్న రోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారనీ అంతే కాకుండా రోడ్లు గుంతలు గా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇందులో మల్లారం ఉప సర్పంచ్ అవేర్నేని పురుషోత్తం రావు వార్డ్ సభ్యులు బోగే సదయ్య, దేనవేన దేవేందర్, పుల్ల రమేష్, రేవెల్లి రత్నాకర్, పెరిక సురేష్, రేవెల్లి రాములు, మహంకా శీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ప్రతినిధి మార్చి 3( నినాదం)**

జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మంగళవారం తెలిపారు. అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖగా వ్యవహరిస్తుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ, ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం, మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 1. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ 2. ఆరోగ్యం 3. అరైవ్.. అలైవ్ 4. సంక్షేమం 5. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట 6. రైతు సంక్షేమం.. వ్యవసాయం 7. విద్య 8. యువత.. క్రీడలు 9. మహిళలు 10. పర్యావరణం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి, 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాను ఉన్నట్లు తెలియజేశారు.

# ప్రపంచ స్థూలకాయం దినోత్సవం

## మార్చి 4

ప్రతి సంవత్సరం మార్చి 4న ప్రపంచవ్యాప్తంగా స్థూలకాయం సమస్యపై అవగాహన కల్పించడానికి ప్రపంచ స్థూలకాయం దినోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని World Obesity Federation అనే సంస్థ సమన్వయం చేస్తుంది. స్థూలకాయం ఒక వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, సమాజం మొత్తానికి సంబంధించిన ఆరోగ్య సమస్యగా మారింది. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లలో అనారోగ్యకరమైన ఎంపికలు, శారీరక శ్రమలో తగ్గుదల వంటి కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. స్థూలకాయం ఏర్పడడానికి కారణాలు ప్రస్తుత కాలంలో మనిషి జీవన విధానం వేగవంతమైంది. తక్షణం అందుబాటులో ఉండే జంక్ ఫుడ్, అధిక కొవ్వు మరియు చక్కెరలతో కూడిన పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పెరుగుతున్నాయి. రోజువారీ వ్యాయామం లేకపోవడం, ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు, మొబైల్ మరియు టీవీ ముందు గడిపే సమయం అధికం కావడం కూడా ముఖ్య కారణాలు.వీటికి అదనంగా, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, మరియు కొంతవరకు వారసత్వ ప్రభావం కూడా స్థూలకాయానికి దారి తీస్తాయి. స్థూలకాయం కేవలం బరువు పెరగడం కాదు ఇది అనేక ఆరోగ్య సమస్యలకు ద్వారం తీస్తుంది. మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. పిల్లలలో స్థూలకాయం పెరిగితే భవిష్యత్తులో వారి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. మానసికంగా కూడా ఆత్మవిశ్వాసం తగ్గడం, ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి ఈ సమస్యను ఎవ్వరూ కూడా తేలికగా తీసుకోకూడదు. స్థూలకాయాన్ని నియంత్రించడానికి జీవనశైలిలో మార్పులు అత్యంత అవసరం. సమతుల ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ముఖ్యం. ఆ ఆహార ప్రణాళికను నిరంతరం కొనసాగించడం, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక, యోగాతో పాటు ఇతర వ్యాయామాలు చేయడం అవసరం. తగినంత నీరు తాగడం, సరిపడ నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా బరువు నియంత్రించడంలో సహాయపడతాయి. అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేసుకోవడం కోసం చిన్నచిన్న లక్ష్యాలు పెట్టుకోవాలి. రోజువారీ ఆహార పట్టికను సరిచేయాలి. కుటుంబ సభ్యులందరూ కలిసి వ్యాయామం చేయడం వల్ల ప్రేరణ పెరుగుతుంది. శారీరక చురుకుదనాన్ని పెంచాలి. పిల్లలలో చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించాలి. పాఠశాలలు, కళాశాలలు మరియు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజంలో ఫిట్‌నెస్ క్లబ్బులు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ స్థాయిలో పోషకాహారంపై అవగాహన కల్పించే విధానాలు తీసుకురావాలి. సోషల్ మీడియా ద్వారా సరైన సమాచారం ప్రజలకు ఎప్పటికి అప్పుడు చేరవేయాలి. వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, సామూహికంగా కూడా ఈ సమస్యను ఎదుర్కోవాలి. ఎవ్వరి ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని గుర్తించాలి. తాత్కాలిక ఆనందం కోసం అనారోగ్యకరమైన అలవాట్లను కొనసాగించకూడదు. ప్రతిరోజూ కొంత సమయం శరీరానికి కేటాయించాలి. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటిస్తూ, ఇతరులకు కూడా ప్రేరణగా నిలవాలి. "బరువు తగ్గడం కంటే ఆరోగ్యాన్ని పెంపొందించడం ముఖ్యం." ప్రతి రోజూ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ఎవ్వరికి వారి బాధ్యతగా స్వీకరించాలి.



డాక్టర్.
వై. సంజీవ కుమార్
ఫౌండర్ & ప్రెసిడెంట్
స్కై ఫౌండేషన్.
9393613555,
9493613555



# నేటి నుండి ధర్మపురీశుల తెప్పోత్సవాలు

## కోనేటి నీటిపై నారసింహ, వేంకటేశ్వర ప్రదక్షిణలు

దక్షిణ కాశిగా , హరిహర క్షేత్రంగా , నవనారసింహ క్షేత్రాలలో నొకటిగా వాసికెక్కిన సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శ్రీ ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల తెప్పోత్సవ, డోలోత్సవాలు మార్చి 4,5వ తేదీలలో బుధ, గురు వారాలలో వరుసగా జరుగనున్నాయి. ధర్మ పురి పట్టణ నడి బొడ్డున వెలసి విశేష పౌరాణిక, చారిత్రిక, ఐతి హాసిక ప్రాధాన్యతను కలిగిన, దక్షిణ భారతావని లోనే అతిపెద్దదిగా భావించబడే బ్రహ్మ పుష్కరిణి (కోనేరు )లో మూడు రోజులు పగలు మూడు గంటల నుండి రాత్రి తొమ్మిది వరకు నిర్వహించే కార్యక్రమాలలో స్వాముల ఉత్సవ మూర్తులను ప్రత్యేక ప్రత్యేక నిర్మిత బల్లకట్టుపై ఆశీనుల గావించి, కోనేటి నీటిపై ఐదు ప్రదక్షిణలు గావించడం అనా దీగా క్షేత్రంలో ఆచరిస్తున్న సత్సాంప్రదాయం. హిరణ్య కశిపుని సంహారానంతరం, ఉగ్రనారసింహుని శాంతింప జేసేందుకు బ్రహ్మాది దేవతలు తపో, యజ్ఞ ధ్యానాది సత్కర్మల నొనరించిన నేపథ్యంలో, బ్రహ్మ తన మంత్ర దండంతో ఈ క్షేత్రంలో భూమిన త్రవ్వి కుండమును నిర్మించి, అందలి జలమున స్నానమాడి, శ్రీనృసింహుని గురించి తపమొనరించి, అనుగ్రహం పొంది ఆ దేవదేవుని మందిరాన వసింపుమని వరం పొందడం జరిగిం దని, బ్రహ్మ దేవుడు స్నానమాచరించిన స్థలానికే "బ్రహ్మ పుష్కరిణి", యని పేరు వచ్చినదని పృథు మహారాజుకు నారదమునీం ద్రుడు వివరించి నట్లు నైమిశా రణ్యంలో శౌనకాది మహర్షులకు సూత పౌరాణికులు చెప్పినట్లు స్కంద, బ్రహ్మాండ పురాణ అంతర్గత క్షేత్ర మహాత్మ్యం ప్రాచీన గ్రంథాలు విశదీకరిస్తున్నాయి. సంతాన హీనుడైన లక్ష్మణుడను బోయరాజు, నారద మునీంద్రుని ద్వారా నారసింహ మంత్రో పదేశం గావింపబడి, ఆ మంత్ర జప బల ముచే పుత్ర ప్రాప్తి నొందెనని, అయితే లక్ష్మణునకు ధర్మపురి క్షేత్రంలో నిద్రించిన సమయంలో స్వప్నమందు శ్రీనృసింహుడు దర్శనమిచ్చి బ్రహ్మ పుష్కరిణికి నలు వైపులా సోపానాలు , మధ్య బాగాన వేదికను, శ్వేత వరాహ తీర్థం నుండి కోనేరు లోనికి జలము వచ్చు మార్గమును నిర్మింపుమని ఆజ్ఞాపించెను అని, భగవదా దేశానుసారం, ఆ ఎరుకల రాజు అన్నియూ నిర్మించి, అందులకై అయిన ఖర్చును రాసి పెట్టెనని, ఫలితంగా నృసింహుడు ఆగ్రహించి పుష్కరిణికి రానని ప్రకటించి, తిరిగి లక్ష్మణుని ప్రార్థన పై, ప్రతి సంవత్సరం పాలుణ శుక్ల పూర్ణిమనాడు, విహారార్థం సుముఖుడనై ఏతెంచ గలనని వరమిచ్చినట్లు పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. ఉదయగిరి సీమను ఏలిన రాయల దండులో కరీంనగరం మండలం లోనికి ప్రవేశించిన జూపల్లి సంతతిలోని వాడగు జూపల్లి ధర్మా రాయుడు , తన నాటికేయున్న బ్రహ్మపుష్కరిణి నలువైపులా సోపానాలను, మధ్యలో వేదికను నిర్మింప జేసెనని, తరువాత శాలివాహన శకం 1566 పార్థివ సంవత్సరంలో (క్రీ.శ.1645 ) చింతల నరుస బోయని కుమారుడగు తిరుమలయ పుష్కరిణి చుట్టూ ప్రాకారం మధ్య వేదికపై భోగ మండపం నిర్మింప జేసి దీపారాధనలతో , ఓడలోన మహోత్సవముతో శ్రీనృసింహుని కొలిచెనని పుష్కరిణిలోని శాసనం ద్వారా తెలుస్తున్నది. ఇంతటి పౌరాణిక, చారిత్రిక నేపథ్యం కలిగిన స్వామివారి కోనేరులో స్థానిక దైవాల తెప్పోత్సవ, డోలోత్సవాల నిర్వహణకై దేవస్థానం సకల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నది. ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తల మండలి సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

## బటన్ మష్రూమ్స్‌లో
# ఆరోగ్య రహస్యాలు
### శరీరానికి ఇచ్చే అద్భుత లాభాలు..

**పుట్టగొడుగులపై ఇటీవల జరిపిన అధ్యయనంలో రోజుకు ఐదు బటన్ మాష్రూమ్స్ (చిన్న పుట్టగొడుగుల)ను తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్, చిత్తవైకల్యంతో పోరాడటానికి సహాయపడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. పుట్టగొడుగులలో యాంటీఆక్సిడెంట్లు ఎర్గోట్, గ్లూటాథియోన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి.**



పెన్ స్టేట్ సెంటర్ ఫర్ ప్లాంట్ అండ్ మష్రూమ్ ప్రొడక్ట్స్ ఫర్ హెల్త్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాబర్ట్ బీల్మాన్ ప్రకారం.. పుట్టగొడుగులలో రెండు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని పరిశోధనలో తేలిందని, అవి ఎర్గోథియోనిన్, గ్లూటాథియోన్. ఇవి వృద్ధాప్యం, ఇతర వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుట్టగొడుగులలోని పోషకాలు శరీరాన్ని రక్షిస్తాయి. 1,400 రకాల పుట్టగొడుగులు ఉన్నాయి. అయితే అన్నీ తినదగినవి కావు.

బటన్ పుట్టగొడుగులను తినడానికి ఉత్తమమైనవిగా భావిస్తారు. అవి ప్రతిచోటా సులభంగా లభిస్తాయి. పుట్టగొడుగులలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. వాటిలో కేలరీలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు వీటిని తమ ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తారు.

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. ఉడికించినప్పుడు కూడా, పుట్టగొడుగులు వాటి ప్రోటీన్ కంటెంట్‌ను నిలుపుకుంటాయి. బటన్ పుట్టగొడుగులు విటమిన్ బి-కాంప్లెక్స్, విటమిన్ డి, పొటాషియం వంటి పోషకాలకు మంచి మూలం. బటన్ పుట్టగొడుగులలో ఉండే ప్రోటీన్ శరీర కండరాలను బలోపేతం చేయడం ద్వారా రోజువారి శక్తిని నిర్వహించడంలో సహాయపడుతుంది.

ఇది తక్కువ కేలరీల ఆహారం, ఇది బరువును నియంత్రిచండలో, ఫిట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. అలాగే రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. బటన్ మష్రూమ్స్‌ని తరచూ తినటం వల్ల ఒత్తిడి, ఆందోళన నుండి ఉపశమనం అందిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. అలాగే పేగు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

# క్యాప్సికం..
## ఆరోగ్యానికి ఇది బంగారం!
### శరీరానికి ఇది చేసే మేలు తెలిస్తే..





గ్రీన్ క్యాప్సికమ్ విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్, కెరోటినాయిడ్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కేలరీలలో చాలా తక్కువగా ఉంటాయి.

ఇవి కొలెస్ట్రాల్ ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఈ కూరగాయ యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

గ్రీన్ క్యాప్సికమ్ తినటం వల్ల రక్తహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. శీరీరానికి కావాల్సిన ఇనుము, విటమిన్లకు మంచి వనరు. వీటిని తీసుకోవడం వల్ల ఇనుము లోపాన్ని అధిగమించవచ్చు. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారు వీటినీ తినటం మంచిది. దీంతో మీరు సులభంగా బరువు తగ్గవచ్చు. త్వరగా బరువు తగ్గడానికి సహాయపడే అనేక పోషకాలను కలిగి ఉంటాయి.

గ్రీన్‌క్యాప్సికమ్‌లో లుటీన్, జియాక్సంతిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కళ్ళకు ప్రయోజనకరం. పచ్చి క్యాప్సికమ్ తినడం వల్ల కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. దీనిలోని పోషకాలు హానికరమైన ఖం కిరణాలు, స్క్రీన్‌ల నుండి వచ్చే నీలి కాంతి నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి.

తేకాదు.. ఇది చర్మానికి కూడా మంచిది. ఇందులో క్యాప్సైసిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని అనేక సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. తరచూ తినడం వల్ల ఆరోగ్యకరమైన చర్మాన్ని కాపాడుకోవచ్చు. దీనిలో విటమిన్లు జు, జ ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఇందులో విటమిన్ దీ6, జుట్టు కుదుళ్లను బలోపేతం చేసే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి.

గ్రీన్ క్యాప్సికమ్‌లోని ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ సమ్మేళనాలు ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడాని, వాపును తగ్గించడానికి సహాయపడతాయి. ఇలా క్యాప్సికంను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీన్ని ఉడకబెట్టి లేదా నేరుగా సలాడ్ రూపంలోనూ తినవచ్చు.

## జలుబు, దగ్గును తరిమికొట్టే గార్లిక్ చికెన్

**కావాల్సిన పదార్థాలు :**
అరకిలో చికెన్, 10 వెల్లుల్లి రెబ్బలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, ఒక టేబుల్ స్పూన్ కార్న్‌ఫ్లోర్, మైదా పిండి, రెండు గుడ్లు, రుచికి తగినంత ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ కారం, నూనె, 4 పచ్చిమిర్చి, కరివేపాకును తీసుకోవాలి.



ముందుగా చికెన్ తీసుకుని నీటిలో శుభ్రం చేసి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత వీటికి ఉప్పు, కారం, పసుపు, వెల్లుల్లి పేస్ట్ ను పట్టించి ఒక గిన్నెలో ఉంచాలి.

ఆ తర్వాత పాన్ తీసుకుని దానిలో ఆయిల్ వేసి, చికెన్ ముక్కలను వేసి సన్నని మంటపై బంగారు రంగులోకి మారే వరకు స్టవ్ మీదే ఉంచాలి.
ఇప్పుడు వేరే పాన్ తీసుకుని దానిలో కొద్దిగా ఆయిల్ వేసి, వెల్లుల్లి పేస్ట్ , కట్ చేసిన పచ్చిమిర్చి, నాలుగు కరివేపాకు ఆకులు వేసి బాగా వేయించాలి.

ఇప్పుడు ఈ మిశ్రమంలో చికెన్ ముక్కలు వేసి దానిలో కొద్దిగా పెప్పర్ పొడి వేసి మిక్స్ అయ్యేలా కలుపుకోండి చివర్లో దించే ముందు కొత్తిమీర వేసుకుని కిందకు దించేయండి.

## జుట్టు వేగంగా పెరగాలంటే ..!
### ఈ ఉసిరికాయ మురబ్బాను ఇలా చేసుకుని తినండి





**కావాల్సిన పదార్థాలు :**
అరకిలో ఉసిరికాయలు, అర కేజీ బెల్లం, రెండు టీ స్పూన్స్ యాలకుల పొడి, మంచి నీళ్ళను తీసుకోవాలి.
ఉసిరికాయలను తీసుకుని నీటిలో శుభ్రం చేసి స్టవ్ మీద గిన్నె పెట్టి 20 నిమిషాల పాటు బాగా ఉడికించాలి.

ముక్కలు మెత్తగా అయ్యేవరకు దాని మీదే ఉంచండి.
ఉడికిన ఉసిరి కాయలను వడపోసి ఒక ప్లేట్ లోకి తీసుకోవాలి. ఇప్పుడు వాటి మీద బెల్లం తురుమును వేసి బాగా కలపండి. ఆ తర్వాత సన్నని మంట మీద ఉసిరికాయల మిశ్రమాన్ని ఉడికిస్తే బెల్లం నెమ్మదిగా కరిగి మురబ్బా జ్యూసీగా అవుతుంది. దించే ముందు కొద్దిగా యాలకుల పొడిని మిక్స్ అయ్యేలా తిప్పుకోవాలి.
ఉసిరికాయ మురబ్బా తింటే గొంతు నొప్పి, జలుబు తగ్గుతుంది. ఎందుకంటే, దీనిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అంతేకాదు, ఇది ఇమ్యూనిటీ పవర్ ను కూడా పెంచుతుంది.
అమ్మాయిల్లో కొందరికి జుట్టు బాగా రాలుతుంది. అలాంటి వారు బాధ పడటం మానేసి ఈ ఉసిరికాయ మురబ్బాని తింటే జుట్టు బలంగా తయారవుతుంది. అలాగే, చర్మ సమస్యలు కూడా తగ్గుతాయి.

## నిమ్మరసంతో బాడీ క్లీన్ అవుతుందా..?

**మన శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడానికి ప్రకృతి సిద్ధంగానే ఒక వ్యవస్థ ఉంది. కాలేయం, మూత్రపిండాలు, జీర్ణవ్యవస్థ నిరంతరం మలినాలను బయటకు పంపిస్తూనే ఉంటాయి. నిమ్మరసం ఈ ప్రక్రియకు కొంతవరకు సహకరిస్తుందే తప్ప ఇది ఒక్కటే శరీరాన్ని పూర్తిగా నిర్విషీకరణ చేస్తుందనుకోవడం సరైనది కాదని డాక్టర్ చంచల్ వివరించారు.**



జీర్ణశక్తి మెరుగుదల:
నిమ్మకాయలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు జీర్ణ ఎంజైమ్‌లను చురుకుగా ఉంచుతాయి. దీనివల్ల జీర్ణక్రియ సాఫీగా సాగి, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

లివర్ పనితీరుకు మద్దతు: నిమ్మరసం నేరుగా లివర్‌ను శుభ్రం చేయకపోయినా జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా పరోక్షంగా విషతుల్యాలను బయటకు పంపడంలో లివర్‌కు సహాయపడుతుంది. నిమ్మరసం మెటబాలిజంను పెంచుతుంది. ఇది క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఫలితాలు కనిపిస్తాయి.


జాగ్రత్తలు తప్పవు:
నిమ్మరసం ఆరోగ్యకరమే అయినా అందరికీ ఒకేలా పని చేయదు. వాడేటప్పుడు ఈ జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ కాకుండా వారానికి 4 నుంచి 5 రోజులు తాగితే సరిపోతుంది. గ్యాస్, ఎసిడిటీ లేదా దంత సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగకూడదు. ఇది కడుపులో చికాకును కలిగిస్తుంది.

నిమ్మరసంలో అదనంగా చక్కెర లేదా ఉప్పు కలపకుండా తాగడమే అత్యుత్తమం. ఏదైనా ఔషధం లేదా డ్రింక్ మీ శరీర తత్వానికి సరిపడుతుందో లేదో గమనించుకుని తీసుకోవడం ఉత్తమం. నిమ్మరసం ఒక సహాయకారి మాత్రమే కానీ అదే పూర్తి చికిత్స కాదు.



# అత్యంత ప్రాచీనమైనది హోలీ పర్వం

**హిందూ దేశంలో వివిధ ప్రాంతాలలో, వివిధ రకాలుగా మంటలు వేయడం ఆచరింప బడుతున్నా, తెలుగు నేలపై భోగి పండువకు, అలాగే హోలీ పండుగకు మంటలు వేయడం సాంప్రదాయంగా ఉంది. పరమ శివుని కోపాగ్నికి కాముడు భస్మం కావడానికి సూచన మేత్రమే కాక, "హోలిక" అనే రాక్షసి మంటల్లో కాలిపోయిన సంఘటనకు భూమికగా కూడా చెపుతుతారు. కొన్ని చోట్ల హోలిక ప్రతిమను కూడా తగల బెడతారు.**



హోలిక, హిరణ్య కశిపుని సోదరి. హిరణ్య కశిపుని కుమారుడు ప్రహ్లాదుడు. తండ్రి నాస్తికుడు, తనయుడు ఆస్తికుడైన విష్ణుభక్తుడు. బాలకుని విష్ణుభక్తిని మార్చడానికి రాక్షసరాజు శతవి ధాలా ప్రయత్నించాడు. అయినా ప్రహ్లాదుడు చలించలేదు. అప్పుడు హిరణ్య కశిపుడు తన సోదరి హోలికతో సంప్రదించాడు. తనకు అగ్నివల్ల నాశనము లేదని వరం పొంది ఉన్న హోలిక, తన మేనల్లుడిని ఎత్తుకుని, పెద్ద మంటలో దుమికింది. ఆమె నాశనము కోరిన ప్రహ్లాదుడు, ఆ మంటమీదే పద్మాసనుడై కూర్చుండి ఉండి, విష్ణు ధ్యానంలో లీనమై ఉన్నాడు. అలా చాలా సేపు మంటల్లో ఉండి, పూర్తిగా చల్లారిన పిదప నిర్వికారుడు ప్రహ్లాదుడు బయటకు రాగా, తనకు నాశనమే లేదని నమ్మిన హోలిక మంటల్లో దహనమైంది. హోలీ పర్వం అత్యంత ప్రాచీనమూ, అంతర్జాతీయం కూడా, డాక్టర్ క్రూక్ రచించిన "గోల్డెన్ బౌ" అనే గ్రంథంలో ఈ పర్వాన్ని గురించి పేర్కొన బడింది. "ఇది అతి పురాతనమైన పర్వం, బహుశా క్రీస్తుపూర్వం నుండే ఉండవచ్చు. కొత్త సంవత్సరం రాకను సూచించేందుకు, ఆదిమ వాసులు సలుపుతూ వచ్చిన వేడుకలను గ్రహించిన ఆర్యులు, ఈ పర్వాన్ని కొనసాగించి ఉంటారు". దుష్ట గ్రహాలను భూమి.మీద పెచ్చరిల్లనియ్య కూడదని, వాటిని పెచ్చరిల్లనిస్తే, భూమిమీద పంటలు బాగా పండవనీ, మానవ జాతి అభివృద్ధికి కష్టమని ఆదిమ వాసులు భయపడి, కేకల వల్ల, మంటల వల్ల, బూతు మాటల వల్ల దుష్ట గ్రహాలు, దయ్యాలు తొలగి పోతాయని నమ్మిన కాలం నుండి మంటలు వేయడం ఉత్సవంగా మారిందని నమ్మకం. అలాగే




ఉజ్జయిని రాజైన విక్రమ శక స్థాపకుడైన విక్రమార్కుడు, ఇలాంటి మంటలను ప్రారంభించినట్లు కథనాలున్నాయి. ప్రస్తుతం విక్రమార్క శకం 2081వ సంవత్సరం నడుస్తున్నది. విక్రమ శక సంవత్సరాలను సంవత్ అంటారు. ఫాల్గుణ పూర్ణిమ ఆ సంవత్‌కు అఖరు దినం. మరునాటి నుండి కొత్త సంవ త్సరం, ఇలా పాత సంవత్సరాన్ని (సంవత్) తగుల బెట్టడానికి గుర్తుగా ఈ మంటను పెట్టడాన్ని పాటించారని భావిస్తారు. మంటలు వేయడం, వసంతాలాటలు ఫాల్గుణ పూర్ణిమ నాటి ముఖ్య కార్యాలు. ఫాల్గుణ పూర్ణిమ నాడు పెద్ద మంటలు పెట్టడానికి కట్టెలు మొదలైన వాటిని పక్షం రోజుల నుండి ప్రోగు చేసుకునే వారు. ఎత్తుగా వాటిని పేర్చి వినోద క్రీడలతో కాల్చేవారు. ఇందులోని అగ్నిని పరమ పవిత్రంగా భావించి, దూర గ్రామాల వారు సైతం అగ్ని కణాలను తీసుకెళ్ళి, ఫాల్గుణ పూర్ణిమ మరునాడు, ఆ వసంత కాలాన పూచిన పువ్వులు, కాయలు, పచనము చేసి, తినే ఆచారం ఉండేది. పిల్లలు, మగవారు ఈ మంటల చుట్టూ నాట్యాలు చేసి, ప్రదక్షిణలు ఆచరించి, తమ శరీరాలకు విభూతిని రాసుకునే వారు. కొన్ని రోగాల బారిన పడిన వారు, ఈ మంటల మీదుగా దుమికితే, రోగ విముక్తులు కాగలరని ప్రగాఢ విశ్వాసం. రాక్షసి బారి నుండి పరిరక్షించ బడిన ప్రహ్లాదుని ఉదంతం ఆధారంగా హోలీ మంటలు వేయడంలో బాలురకు ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వడం ఆచారమైంది. ఈ పర్వంలో పిల్లలకు బహుమానాలు ముడతాయి. పంచదారతో చేసిన ఆకుపచ్చ పూసలు, తెల్ల పూసలతో దండలు కూర్చబడగా, వాటిని పిల్లలు కొంత సేపు ధరించి, ఆనందించి, తర్వాత తినడం చేస్తారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## ఏడాదిలోనే 220% లాభం..
## ఇప్పుడు 1షేర్‌కు 4షేర్లు ఉచితం..

స్మాల్ క్యాప్ ఫైనాన్షియల్ కంపెనీ LKP ఫైనాన్స్ లిమిటెడ్ షేర్లు ఈ వారం పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తాయి. ఈ కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఇటీవల సమావేశమై బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది.

దీనికి మార్చి 6వ తేదీని రికార్డు తేదీగా ప్రకటించింది. అంటే బోనస్ షేర్ల ప్రయోజనాలను పొందడానికి ఇంకా 3 రోజులు మాత్రమే ఉంది. రికార్డ్ తేదీకి ముందు ఈ కంపెనీ షేర్లను కొనుగోలు చేసిన వారు మాత్రమే బోనస్ షేర్లను పొందడానికి అర్హులు. మీరు 1 షేరు కొనుగోలు చేస్తే మీకు 4 షేర్లు ఉచితంగా లభిస్తాయి.
అదేవిధంగా, మీరు 100 షేర్లను కొనుగోలు చేస్తే మీకు 400 షేర్లు ఉచితంగా లభిస్తాయి. అంటే మీకు మొత్తం 500 షేర్లు లభిస్తాయి. మరోవైపు ఈ కంపెనీ స్టాక్ గత ఒక సంవత్సరంలో 220% లాభపడి మల్టీబ్యాగర్ స్టాక్‌గా మారింది.



స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు దాఖలు చేసిన సమాచారం ప్రకారం.. ఇటీవల సమావేశమైన కంపెనీ డైరెక్టర్ల బోర్డు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. అంటే రికార్డు తేదీన తమ డీమ్యాట్ ఖాతాలో రూ.10 ముఖ విలువ గల 1 ఈక్విటీ షేరును కలిగి ఉన్నవారికి రూ.10 ముఖ విలువ గల 4 ఈక్విటీ షేర్లను బోనస్‌గా ఉచితంగా ఇస్తారు. ఈ బోనస్ షేర్ల జారీకి డైరెక్టర్ల బోర్డు మార్చి 6, 2026ని రికార్డు తేదీగా నిర్ణయించిందని కంపెనీ తెలిపింది.
గత శుక్రవారం ముగిసిన స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో రాఖూ ఫైనాన్స్ షేర్లు రూ.988 వద్ద 0.88% లాభంతో ముగిశాయి. ఈ షేర్ల 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1179.80 కాగా, దాని 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.294.71. గత వారంలో షేర్లు దాదాపు 1% పెరిగాయి. గత ఒక నెలలో ఇది 2% పెరిగింది. గత ఆరు నెలల్లో ఇది దాదాపు 77% పెరిగింది. గత ఒక సంవత్సరంలో ఇది 220% పెరిగింది. అంటే ఒక సంవత్సరం క్రితం ఈ స్టాక్‌లో 1 లక్ష పెట్టుబడి పెట్టిన వారికి మొత్తం 3.20 లక్షలు వచ్చాయి. గత మూడు సంవత్సరాలలో ఇది 913% లాభం ఇచ్చింది. ఈ కంపెనీ ప్రస్తుత మార్కెట్ విలువ 1520 కోట్లు.


నినాదం మార్కెట్

## సరఫరా గొలుసుపై ప్రభావం ఉండకపోవచ్చు: చంద్రశేఖరన్

### వార్ ఎఫెక్ట్..

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ స్పందించారు. ప్రస్తుత యుద్ధ వాతావరణం ప్రపంచ సరఫరా గొలుసును పెద్దగా ప్రభావితం చేయబోదన్నారు. ఝార్ఖండ్‌లో జంషెడ్‌పుర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో పనిచేస్తున్న తమ ఉద్యోగుల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

"అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ రూపంలో ఎదురైన భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచ సరఫరా గొలుసుపై ప్రభావం ఉండదనే భావిస్తున్నా. త్వరలోనే ఈ పరిస్థితులు సర్దుకుంటాయని ఆశిస్తున్నా. పశ్చిమాసియా నుంచి సున్నపురాయి వంటి ముడి పదార్థాలను టాటా స్టీల్ సేకరిస్తోంది. అక్కడ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను కంపెనీ వెతుకుతోంది. ప్రస్తుతానికి సరిపడా నిల్వలు ఉన్నాయి. ఈ యుద్ధ వాతావరణం కంపెనీపై ఎలాంటి ప్రభావం చూపదు. కొన్ని రోజులు కంపెనీ



కార్యకలపాలకు ఆటంకాలు ఎదురవ్వచ్చు. కానీ పరిస్థితులు సర్దుకున్నాక కంపెనీ సాధారణ స్థితికి చేరుకుంటుంది" అని చంద్రశేఖరన్ అన్నారు. అలాగే, ఆర్థిక ప్రయోజనాల కన్నా ఉద్యోగుల భద్రతకే టాటా గ్రూప్ ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో పనిచేస్తున్న సిబ్బంది భద్రత కోసం మూడు రోజులుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగులందరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు.

## ఏ దేశంలో చమురు నిల్వలెంత?

మొన్నటికి మొన్న వెనెజువెలా మీద అమెరికా దాడి చేసింది. ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోని అపహరించుకొని వెళ్లింది. అయితే ఆ ఘటన అంతర్జాతీయ చమురు మార్కెట్‌పై పెద్దగా ప్రభావం పడలేదు. కొన్ని వారాలు తిరగక ముందే ఇరాన్‌పై ఇజ్రాయెల్ సాయంతో అగ్రరాజ్యం దాడికి పాల్పడింది. ఇరాన్ సైతం అమెరికా సైనిక స్థావరాలు కలిగిన ఇరుగుపొరుగు దేశాలపై దాడులకు తెగబడుతోంది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హోర్ముజ్ సంధిని మూసివేసింది. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు అమాంతం పెరిగాయి. దీంతో భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయన్న భయాలు నెలకొన్నాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశంపై దాడి జరిగినప్పుడు పెద్దగా కనిపించని స్పందన.. ఇరాన్‌పై దాడి విషయంలో మాత్రం ఎందుకీ కలవరం?

**ఒపెక్ దేశాలే జీవనాడి**

ప్రపంచ చమురు మార్కెట్‌ను శాసించేది ఒపెక్ దేశాలే. ఇరాన్, ఇరాక్, కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి గల్ఫ్ దేశాలతో పాటు వెనుజువెలా, ఆఫ్రికాలోని కొన్ని దేశాలతో కలిసి ఒపెక్ ఏర్పడింది. రష్యాతో కలుపుకొంటే ఒపెక్‌ం దేశాలుగా వ్యవహరిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా చమురు నిల్వలు అత్యధికంగా ఈ దేశాల వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 1.7 ట్రిలియన్ బ్యారెళ్ల ముడి చమురు నిల్వలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

**ఇరాన్‌తో యుద్ధం.. అమెరికా అసలు లక్ష్యం వేరు!**

టాప్ దేశాలు ఇవే.. (బిలియన్ బ్యారెళ్లు)
వెనెజువెలా (303)- ప్రపంచంలోనే ఎక్కువ నిల్వలు ఉన్నది ఇక్కడే. ఇక్కడి చమురు 'హెవీ క్రూడ్' అవ్వడం వల్ల వెలికితీత కష్టం
సౌదీ అరేబియా (267)- ఇక్కడ చమురు తీయడం చాలా సులభం, తక్కువ ఖర్చుతో కూడుకున్నది.
ఇరాన్ (209) - భారీ నిల్వలు ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ఆంక్షల వల్ల ఎగుమతులపై ప్రభావం.
కెనడా (163) - ఇక్కడ చమురు ఎక్కువగా 'ఆయిల్ సాండ్స్' రూపంలో ఉంటుంది.
ఇరాక్ (145) - పశ్చిమాసియాలో కీలకమైన చమురు ఉత్పత్తిదారు
యూఏఈ (113)- అబుదాబిలో అత్యధిక నిల్వలు
కువైట్ (102) - చిన్న దేశమైనప్పటికీ, ప్రపంచ చమురులో దాదాపు 6% వాటా
రష్యా (80) - ఐరోపా, ఆసియా దేశాలకు ప్రధాన చమురు సరఫరాదారు. ప్రస్తుతం ఆంక్షలు ఎదుర్కొంటోంది.
అమెరికా (74) - నిల్వల పరంగా 9వ స్థానంలో ఉన్నా, టెక్నాలజీ వల్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే నంబర్ 1.
లిబియా (48) - ఆఫ్రికా ఖండంలో అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశం

## పార్టీ నాయకులు, మహిళలతో కలిసి సంబరాల్లో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. హోలీ పండుగ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్దకు స్థానిక పార్టీ నేతలు అభిమానులు మహిళలు వందలాదిగా తరలివచ్చి రంగులు పూసుకుని స్టెప్పులు వేస్తూ ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. హోలీ పండుగ సంబరాలు సందర్భంగా కులను శ్రీనివాస్ రెడ్డి తన నివాసానికి వచ్చిన స్థానిక పార్టీ నాయకులు మహిళలతో కలిసి రంగులు చల్లుకొని ఆనందంతో వారితో కలిసి సంబరాల్లో పాలుపంచుకున్నారు. అనంతరం ఆయన నివాసానికి వచ్చిన పార్టీ శ్రేణులు, మహిళలు కులను శ్రీనివాస్ రెడ్డికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండగల సందర్భంగా హోదాను మరిచి పార్టీ నేతలు అభిమానులు ప్రజలతో కలిసి ఆనందంగా సంబరాలు జరుపుకునే ప్రత్యేకత కొలను శ్రీనివాస్ రెడ్డికి దక్కిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి నాయకుడు కలకాలం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవిస్తూ ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహస్వామి, సరస్వతి దేవతలను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం) :** హోలీ పండుగ రోజు సంభవించిన పౌర్ణమి సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని గానుగాపూర్ ఆలయాన్ని బిజెపి నేత గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి తన మిత్ర బృందంతో కలిసి వెళ్లి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాలిగాపూర్ దేవాలయంలో వెలసిన ప్రసిద్ధిగాంచిన శ్రీ నృసింహ, సరస్వతి స్వామి వారిసన్నిధానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గానుగాపూర్ లో వెలసిన దేవత మూర్తులు కొలిచిన భక్తుల పాలుట కొంగుబంగారమై వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని సిద్ధించడంతోపాటు అష్టైశ్వర్యాలు ప్రసాదిస్తారని ప్రజల ప్రగాఢ విశ్వాసం ఉన్నదని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు.

## వాడవాడలా హోలీ సంబరాలు



**అల్వాల్, మార్చి 3( నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వాడవాడల హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. అల్వాల్ రంగదామా నగర్‌లోని కిష్టమ్మ ఎంక్లేవ్‌లో చిన్నారులు హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగు రంగుల గులాల్ చల్లి, నీటి తుపాకులతో ఆటలాడుతూ ఆనందంగా నిర్వహించారు. కాలనీలో పెద్దలు పిల్లలను ప్రోత్సహించారు. హర్షోల్లాస వాతావరణంలో జరిగిన ఈ వేడుక స్థానికులకు ఆకర్షణీయంగా మారింది. పండుగ సందర్భంగా చిన్నారుల నవ్వులతో కిష్టమ్మ ఎంక్లేవ్ చిన్నారు పెద్దలు రంగుల కలర్లో మునిగితేలారు.

# సంబరంగా రంగుల కేళి హోలీ

**వికారాబాద్, మార్చి 3(నినాదం):** జిల్లా ప్రజలు మంగళవారం రంగులకేళి హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రజా ప్రతినిధుల, అధికారుల నివాసల్లో అభిమానుల మధ్య హోలీ సంబురాలు అంబరానంటాయి. చిన్నారులు మొదలు పండు ముదుసలి వరకు రంగులు జల్లుతూ కేరింతలు కొడుతూ హోలీని జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్వయంగా ఎస్పీ ప్రజలతో మమేకమై సంబురాల్లో పాల్గొని పండగని ఆస్వాదించారు. వేడుకలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం విశేషం. పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డుల వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు స్నేహభావం, ఐక్యత, సోదరభావాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డుల కుటుంబ సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి చెడుపై గెలుపును సూచించే రంగుల పండుగ అయిన హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగును, ఆనందాన్ని నింపాలని ఆమె అన్నారు. హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే లు, మాజీ ఎమ్మెల్యే లు ప్రజా ప్రతినిధులు కూడా



సంబురాలను ఆస్వాదించారు. ఈ సంబరాల్లో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీ వీరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఉమెన్



ఇన్స్పెక్టర్,ఇన్స్పెక్టర్ లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ డివిజన్ లో గత వారం రోజులుగా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన స్థానికులు, వెంటనే డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల కష్టాలను చూసి తక్షణమే స్పందించిన ఆయన, అధికారులతో చర్చించినప్పటికీ ఆశించిన ఫలితం లభించలేదు. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ప్రజల సౌకర్యార్థం తన సొంత ఖర్చులతో డ్రైనేజీ లైన్ క్లీనింగ్ పనులను ప్రారంభించి, సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. పదవులతో ప్రమేయం లేకుండా ప్రజల కోసమే నిరంతరం శ్రమిస్తున్న పుప్పాల భాస్కర్





సేవా దృక్పథాన్ని చూసి షాపూర్ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకుడంటే సేవకున్నిలా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండే నాయకుడే కావాలని అందుకు పుప్పాల భాస్కర్ ప్రజా సమస్యల పరిష్కరించడంలో తగిన నాయకుడని ఆయన సేవలను కొనియాడారు.

## హోలీ సంబరాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్



**మల్కాజిగిరి, మార్చి 3(నినాదం):** విద్వేషాలను వీడి స్నేహానికి రంగులద్దే పండుగ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ పండుగ అని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ అన్నారు. మంగళవారం హోలీ పండగ సందర్భంగా మల్కాజిగిరి లోని రాజస్థాన్ సమాజ్ వారి ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ హోలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుక్ రాజ్ చౌదరి, నారాయణ్ చౌదరి, కిషోర్ చౌదరి, ఎన్ ఆర్ చౌదరి, సౌరుక్ చౌదరి, ప్రకాష్ చౌదరి, ప్రముఖులు, మార్వాడి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు


### మాజీ టిపిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం) :** రంగుల పండుగ నుండి ప్రజలందరి జీవితాల్లో సకల సంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని తెలంగాణ రాష్ట్ర మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. హోలీ పండుగ వేడుకల్లో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి దంపతులు స్థానిక కాలనీవాసులతో కలిసి హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, స్నేహం, ఐక్యత అనే రంగులతో మన భారతదేశం మరింత బలంగా ఎదగాలని, చెడు మీద మంచి గెలిచే సందేశాన్ని మనసులో పెట్టుకుని పాత విభేదాలు మరిచి ఆనందంగా ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి మనిషి నిర్మలంగా ఉండి స్నేహపూర్వకంగా ఐకమత్యంతో అభివృద్ధిని సాధించాలని హోలీ పండుగ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి దంపతులు ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు పంపిణీ

**కాప్రా, మార్చి 3 (నినాదం) :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు నివాసంలో ఏడుగురు ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు చెక్కులు అందజేయడం జరిగింది. హరీష్ రావు తన్నీరు అభినందనలు తెలియజేస్తూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య విద్యార్థులకు చెక్కులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే మొత్తం 122 మంది వైద్య విద్యార్థులకు వారి విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇది కేవలం దానంగా కాకుండా, భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థలో పెట్టుబడిగా భావించాల్సిన అంశమని ఆయన తెలిపారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చే ప్రతిభావంతమైన యువతను ప్రోత్సహిస్తూ, విద్య ద్వారా సాధికారత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్



అధ్యక్షుడు మహేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరీ ప్రవీణ్ కరిపే, పిల్లి నాగరాజ, బోసాని పవన్ కుమార్, దయాకర్ రెడ్డి, శ్రవణ్, రఘువరన్, నాని, రాజేష్ గౌడ్, కడిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్

**చేవెళ్ల, మార్చి 3 (నినాదం) :** నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ మండిపడ్డారు. హోలీ పండుగ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలకు సెలవు ఉన్నప్పటికీ చేవెళ్లలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నిర్వహణ కొనసాగిందని తెలిపారు. దీనికి నిరసనగా ఏబీవీపీ నాయకులు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. కార్పొరేట్ విద్యావ్యవస్థలు ఫలితాల పేరుతో విద్యార్థులపై అధిక ఒత్తిడి పెంచుతున్న పరిస్థితిని అధికారులు దృష్టిలోకి తీసుకుని



తగిన చర్యలు చేపట్టాలని మహిపాల్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ, మల్లేష్, మందిర్, లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండగ పూట విషాదం

### చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి

**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం) :** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో హోలీ పండుగ పూట విషాదం నెలకొన్న సంఘటన జరిగింది. హోలీ వేడుకల అనంతరం సూరారం పంతులు చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు యువకుల మృతి చెందారు. స్థానికుల సమాచారం తో సూరారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డిఆర్ఎఫ్ బృందం సహాయంతో మృత దేహాలను బయటికి తీశారు. ఈ సంఘటనపై సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం



విశ్వకర్మ కాలనీలో నివాసం ఉంటున్న సాగర్ (17), అభిషేక్ (17)లు హోలీ పండుగ సందర్భంగా మంగళవారం ఉదయం స్నేహితులతో కలిసి ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. హోలీ సంబరాలు అనంతరం స్నానం చేయడానికి అని విశ్వకర్మ కాలనీలో ఉన్న పంతులు చెరువులోకి దిగారు. చెరువులోకి దిగిన సాగర్ అభిషేకులకు ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందారని తెలిపారు. మృతులు ఇరువురు బహదూర్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువు తున్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్

**వికారాబాద్, మార్చి 3(నినాదం):** జిల్లా కేంద్రం పరిధిలోని గిరిగేట్ పల్లి 11వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బర్ల గజేందర్ తండ్రి మరణం చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను మంగళవారం శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. ఆయనతో పాటు వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి కుడా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ గజేందర్ కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్. మాజీ మార్కెట్ చైర్మన్ సామ రాంచంద్రారెడ్డి. 11వార్డు కౌన్సిలర్ బాబు గోరిబాయి. మాజీ సర్పంచ్ కొత్తగాడి నరసింహులు. సామ ప్రభాకర్ రెడ్డి కిండొడి అంజయ్య, దండు బుచ్చయ్య, పిట్టల శేఖర్ బజార్ శ్రీనివాస్, పులుగు పాండు, ముదిరాజ్, పుండ రికం



కిష్టయ్య, జనార్ధన్, తుల్వ చంద్రయ్య, ప్రేమ్ కుమార్, నర్సింలు, భూపతి రెడ్డి, సి పి రాములు, జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హోలీని ఆనందంతో, ఐక్యతతో జరుపుకుందాం

- బిజెపి యువ నాయకులు

### డా. మల్గారి వైభవ్ రెడ్డి

**చేవెళ్ళ, మార్చి 3 (నినాదం) :** హోలీ పండుగ ప్రతి మనసులో సంతోష రంగులు నింపి సమాజంలో ఐక్యతను బలపరచాలని భారతీయ జనతా పార్టీ జిల్లా యువ నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. చేవెళ్ళ ప్రజలకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రంగుల పండుగ సమాజంలో స్నేహభావం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ



ఆనందోత్సాహాల మధ్య శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. హానికర రసాయన రంగులను దూరంగా ఉంచి సహజ రంగులతో హోలీ వేడుకలను నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లల భద్రతపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, వేడుకల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీటి వృథాను నివారిస్తూ పర్యావరణ హితంగా పండుగను నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఇతరులకు అసౌకర్యం కలగకుండా పరస్పర గౌరవంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యంతో నిండాలని ఆకాంక్షిస్తూ చేవెళ్ళ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ రోడ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, మార్చి 3( నినాదం):** సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మచ్చ బొల్లారం వెంకన్న కాలనీలో 33 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులు ప్రారంభమైనాయి వెంకన్న కాలనీ లోని అంతర్గత సిసి రోడ్లకు మంగళవారం కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైనడివిజన్ గా తీర్చిదిద్దాలని అన్నారు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తో కాలనీ వాసులు కాలనీల అభివృద్ధి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె సందీప్ రెడ్డి ,ఎల్లారెడ్డి, శశిధర్ రెడ్డి, రవీందర్ ,కొండల్రెడ్డి ,భూషణ్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ , మోయి సుజాత ,పద్మ, లావణ్య స్థానిక నాయకులు డబ్బులు



సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డు రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ ,దిడ్ల స్వామి, వెంకట్ గౌడ్ ,దిలీప్ ,సంపత్ యాదవ్ ,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ మలుపు యమపురికి పిలుపు

**వికారాబాద్, మార్చి 3(నినాదం):** జిల్లా పరిధిలోని ఆయా రోడ్లకు అక్కడక్కడా రోడ్డు మలుపులు ఉన్నాయి. అవి యమపురికి పిలుపుగా మారాయి. తరుచుగా ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు బలితీసుకుంటున్నాయి. అయినా ఈ ప్రమాదాలను ఏవిధంగా అధిగా మించాలి, నిజానికి ఈ మలుపుల్లో రోడ్డు నిర్మాణ లోపమా లేదంటే వాహన చోదకుల నిర్లక్ష్యమా అనేది సంబంధిత అధికారులు తెల్చాలి. తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మంగళవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం గేటువనం పల్లి సమీపంలో ని రోడ్డు మలుపులో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ మలుపులో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నా ఏలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డు మలుపు పై అధ్యాయణం చేసి ప్రమాదాలు జరగకుండా సూచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.



## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**చేవెళ్ల, మార్చి 3 (నినాదం) :** రానున్న వేసవి దృశ్య, ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలకు కృషి చేస్తున్నమని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం,చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకురావడంతో మంగళవారం 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కల్యాణియాదగిరి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజాఆగిరెడ్డి తో కలిసి అంగడి బజారు కాలనీలో బోరు ఫ్లెషింగ్ చేయించారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో మున్సిపల్ పరిధిలో



నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చైర్పర్సన్ తెలిపారు. అవసరమున్న చోట కొత్త బోర్లు పాత బోర్లకు ఫ్లెషింగ్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, వార్డు ప్రజలు ఉన్నార.

# విలాసాగర్‌లో ఘనంగా హోలీ వేడుకలు

-ఒకే చోట వేడుకలు ఏర్పాటు చేసిన సర్పంచ్ శ్రీకాంత్



**జమ్మికుంట, మార్చ్ 3 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఆధ్వర్యంలో గ్రామ నడిబొడ్డున గల ఖాళీ స్థలంలో హోలీ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసి ఒకే చోట పండుగ నిర్వహించుకునేలా గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం నుండి పిల్లలు పెద్దలు యువతీ యువకులు భారీ ఎత్తున తరలివచ్చి ఇక్కడ ఏర్పాటు చేసిన డిజె సౌండ్ సిస్టం వద్ద నృత్యాలు చేస్తూ హోలీ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామస్తులకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ తాను సర్పంచిగా గెలిచిన తర్వాత వచ్చిన తొలి పండగ హోలీ అని అలాంటి పండుగను యువతీ యువకులు ఎంజాయ్ చేసే విధంగా హానికరమైన రసాయనాలు లేని రంగులను తీసుకువచ్చి ఒకే చోట వేదిక ఏర్పాటు చేసి వారికి హోలీ వేడుకలు జరుపుకునేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరి జీవితాల్లో రంగుల హరివిల్లు నిండాలని ప్రతి సంవత్సరం నిర్వహించుకునే హోలీ వేడుకలను నా చేతుల మీదుగా ఈ సంవత్సరం జరుపుకోవడం సంతోషంగా ఉందని శ్రీకాంత్ తెలిపారు. నేను చేసిన ఈ ప్రయత్నానికి నాకు సహకరించిన పాలకవర్గం గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఒక మంచి సంకల్పంతో ప్రశాంతమైన వాతావరణంలో హోలీ జరుపుకోవడానికి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు పాలకవర్గం గ్రామ పెద్దలు యువతీ యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బైక్‌తో పాటు
# గుంతలో పడిన వ్యక్తికి తీవ్ర గాయాలు





**భీమదేవరపల్లి మార్చి 3 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో రోడ్డు తెగిపోయిన గొంతులో పడిన యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రోజు రాత్రి కొత్తకొండ వైపు నుండి గట్ల నరసింగాపూర్ మీదుగా తన సొంత గ్రామం అయినా జిల్లాల గడ్డ వెళ్లేందుకు బైక్ పై వస్తున్న యువకుడు లావుడియా దేవేందర్ రోడ్డు తెగిపోయిన గుంతలో పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో 108 లో వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అతనితోపాటు మరో బైక్ పై మరో ఇద్దరు యువకులు పడిపోగా వారికి స్వల్ప గాయాలయ్యాయి. గతంలో కురిసిన భారీ వర్షానికి ఈ మధ్యనే వేసిన డబుల్ రోడ్డు గట్ల నర్సింగాపూర్ ఖమ్మం నుండి కొత్తకొండ కమాన్ దగ్గరే రోడ్డు మొత్తం కొట్టుకుపోయి గుంత ఏర్పడింది. అగుంత పక్క నుండి రోడ్డు డైవర్షన్ తీశారు. రెగ్యులర్గా దారి పెట్ట వచ్చే వాళ్లకు తెలుస్తుంది. ఈ గుంతకు ఎదురుగా సూచికలు హెచ్చరికలు పెద్దగా, వాహనదారులకు ఏర్పడే విధంగా లేకపోవడం వల్ల ప్రమాదం జరిగింది అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# జమ్మికుంటలో ఘనంగా రంగోలి ఫెస్టివ్ వేడుకలు

బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

వేలాదిగా తరలివచ్చిన ప్రజలు.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన షవర్లు..

వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్






**జమ్మికుంట, మార్చి 3 (నినాదం)** రంగుల కేలి.. ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలలో సైతం రంగోలి వసంతోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణాలకు మాత్రమే పరిమితమై ఒకే చోట రంగుల హరివిల్లులు ఆడుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో గ్రామీణ ప్రాంతంలో సైతం యువతి యువకులందరినీ ఒకచోట చేర్చి రంగోలిని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలోని బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రంగోలి ఉత్సవం నిర్వహించారు. మంగళ వారం ఉదయం నుండే డిగ్రీ కళా శాల మైదానంలో చిన్న పిల్లలు యువతీ యువకులు పెద్దవారు వృద్ధులు సైతం కుటుంబ సమేతంగా విచ్చేసి రంగోలి హోలీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కేరింతలు కొడుతూ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పలువురు యువతులు మాట్లాడుతూ పట్టణాలకు మాత్రమే పరిమితమైన రంగోలి ఉత్సవాన్ని గ్రామీణ ప్రాంతంలో కూడా అంగరంగ వైభవంగా జరుపుకో వచ్చు అనే ఉద్దేశంతో బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో అందరినీ ఒకచోటగా చేర్చి రంగోలి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఉదయం తెల్లవారు జామునే డిగ్రీ కళాశాల మైదానంకు చేరుకొని ఇక్కడ ఏర్పాటు చేసిన షవర్ల నుండి వచ్చే రంగోలిల మధ్య తడుస్తూ కేరింతలు కొడుతూ నృత్యాలు చేశామని ఈ అనుభూతిని ఎప్పటికీ మరిచిపోలేమని గతంలో ఇలాంటి కార్యక్రమాలను పెద్దపెద్ద పట్టణాలలో టీవీలలో మాత్రమే చూసేవారిని అలాంటి అనుభూతిని జమ్మికుంటలో కల్పించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

**వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్..**

అనంతరం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గంలో ఈసారి ఎక్కువమంది యువతనే గెలుపొందడం జరిగిందని యువతకు అవకాశాలు ఇస్తే కొత్త కొత్త ఆలోచనలతో కొత్త కొత్త విధానాలను ప్రవేశ పెడుతూ అందరిని ఆకట్టుకుంటూ ఆలోచింపజేసే విధంగా రూపకల్పన చేయడం జరుగుతుందని దీనికి తార్కాణమే బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగోలి ఉత్సవం అని కొనియాడారు. పండగలు ఏవి వచ్చిన ఇదే తరహాలో మున్సిపాలిటీ పాలకవర్గం తరుపున ఏర్పాటు చేయడంతో పాటు యువత తీసుకునే నిర్ణయాలకు మున్సిపాలిటీ చైర్మన్గా తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తానని పేర్కొన్నారు.

**ప్రమాదాల నివారణ కోసమే ఈ ఏర్పాట్లు... బ్రదర్స్ టీం**

ఈ సందర్భంగా బ్రదర్స్ టీం సభ్యులు మాట్లాడుతూ, రంగోలి పండగను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి హానికరమైన రసాయనాలు కలపని రంగవల్లులతో యువతీ యువకులు హోలీ పండుగను ఆడుకోవాలని ఉద్దేశంతో పాటు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ ప్రమాదాలకు గురికాకుండా అందరూ ఒకే చోట ప్రశాంతమైన వాతావరణంలో హోలీ పండుగ నిర్వహించుకునేలా బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. మా కష్టానికి ప్రతిఫలం లభించిందని ప్రజలు యువత యువకులు మమ్మల్ని ప్రోత్సహించి మా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని మాకు సహకరించిన అధికారులకు మున్సిపల్ పాలకవర్గానికి పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎదురెదురుగా టిప్పర్ లారీ, కారు ఢీ

ఒకరికి తీవ్ర గాయాలు

దామరగిద్ద సమీపంలో ఘటన



**చేవెళ్ల మార్చ్03 (నినాదం):-** ఎదురెదురుగా టిప్పర్ లారీ కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాల పాలైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం చేవెళ్ల మండలం దామరగిద్ద పెట్రోల్ బంక్ వద్ద టిప్పర్ లారీ బ్రిజా కారు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది.. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన బసవ ప్రవీన్ గౌడ్ తండ్రి ప్రభాకర్ గౌడ్ వయస్సు (25) సంవత్సరాలు, 5 వ తారీకు పెళ్లి ఉన్నందున, పెళ్లి కార్డు లు పంపిణీ చేయడానికి బ్రీజా కారులో చేవెళ్ల వైపు వెళుతున్న సమయంలో, దాదాపు తొమ్మిది గంటల సమయంలో, దామరగిద్ద పరిధిలోని పెట్రోల్ బంకు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న టిప్పల్లారి కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నడుపుతున్న ప్రవీణ్ గౌడ్ కు తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రుడికి కాలు విరిగి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మెరుగైన ఆసు పత్రికి తరలించారు. స్థానికులు సమా చారం మేరకు పోలీసులు ఘటన చనాలను చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..

## బుగ్గారం కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

-అధ్యక్షుడిగా చుక్క సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నిక



**బుగ్గారం, మార్చ్ 3(నినాదం):** బుగ్గారం మండలంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర తాపీ మేస్త్రి భవన నిర్మాణ కార్మిక సంఘం మంగళవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షుడిగా చుక్క సుధాకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎర్రందుబ్బయ్య, పోగుల రమేష్, ప్రధాన కార్యదర్శి నందయ్య,క్యాషియర్ గా ఎర్రం శ్రీనివాస్ సలహాదారులుగా శంకరయ్య, శ్రీనివాస్, గంగన్న, రాజవ్వ,భాగ్యాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కార్మిక హక్కులు మరియు సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## గతుకుల రోడ్డు, ప్రమాదాలకు ఆహ్వానం..!



**బుగ్గారం, మార్చ్3 (నినాదం):** గతుకుల రోడ్డుతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు. ప్రమాదాలకు ఆహ్వానం అన్నట్టు ఉన్న రోడ్డు ప్రయాణికులకు తప్పని తిప్పలు. బుగ్గారం క్రాస్ రోడ్డు నుండి ఊరి లోపలికి వెళ్లే రోడ్డు చూస్తే దారుణంగా తయారైంది పట్టించుకునే నాధుడే లేకపాయే అదే రోడ్డు నుండి అధికారులు, రాజకీయ నాయకులు మండల కేంద్రానికి ప్రతిరోజు వస్తుంటారు పోతుంటారు కానీ ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు గత ప్రభుత్వంలోనీ రాజకీయ నాయకులు బుగ్గారం మండల కేంద్రంలో డబుల్ రోడ్డు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపట్టారు కానీ ఊరి లోపలికి వచ్చే రోడ్డును నిర్లక్ష్యం చేశారు. ఆ రోడ్డు నుండి ప్రయాణించే వాహనాలు గడి గడికి రిపేరు రావడంతో వాహనదారులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలకు అడ్డగా మారిన రోడ్డును అధికారులు నాయకులు పట్టించుకోవాలని రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయం మూసివేత



**జమ్మికుంట, మార్చి 3 (నినాదం):** అపర భద్రాద్రిగా ప్రసిద్ది చెందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ పూజారులు వంశీధరాచార్యులు సిబ్బంది ప్రధాన దేవాలయాన్ని మంగళవారం మూసివేశారు. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత దేవాలయాన్ని సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయం తెరవనున్నట్లు ఆలయ వేద పండితులు వంశీధరాచార్యులు పేర్కొన్నారు.

## ఘనంగా భగత్‌నగర్‌లో హోలీ వేడుకలు



**కరీంనగర్, మర్చి 3(నినాదం):** భగత్‌నగర్‌లో హోలీ పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు విభాగ ప్రజలు భారీగా హాజరై రంగులు చల్లుకుంటూ ఆనందంగా పాల్గొన్నారు. సంగీతం, నృత్యాలతో ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా వై. సునీల్ రావు మాట్లాడుతూ, హోలీ ఆనందం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. పరస్పర విభేదాలను మరచి కలిసికట్టుగా జరుపుకునే పండుగల వల్ల సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెరుగుతాయని తెలిపారు. రంగులు జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాన్ని నింపుతాయని చెప్పారు. అలాగే పండుగను సురక్షితంగా, బాధ్యతతో జరుపుకోవాలని, ఇతరులకు అసౌకర్యం కలగకుండా ఆనందాన్ని పంచుకోవాలని ప్రజలకు సూచించారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# బ్రహ్మపుష్కరిణిలో భక్తిరసమయ డోలోత్సవం





గ్రహణ ప్రభావం.. తెప్పోత్సవం రద్దు ఉదయమే డోలోత్సవం

**ధర్మపురి మార్చి 3(నినాదం):** జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల సందోహంలో కొనసాగుతున్నాయి. అయితే కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా మంగళవారం నిర్వహణలో మార్పులు చోటు చేసుకున్నాయి. పున్నమి సాయంత్రం జరగాల్సిన తెప్పోత్సవాన్ని రద్దు చేసి, ఉదయాన్నే డోలోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు శ్రీ యోగానంద నారసింహ స్వామి ఆలయంలో నిత్యాభిషేకం వైదిక మంత్రోచ్ఛారణల నడుమ ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 7 గంటల మధ్య స్థానిక బ్రహ్మపుష్కరిణిలో స్వామివారికి డోలోత్సవాన్ని నిర్వహించారు. వేదఘోషలు, మంగళవాయిద్యాల మధ్య ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి పుష్కరిణిలో ఆరాధించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. గ్రహణ దోషం కారణంగా సాయంత్రం జరగాల్సిన తెప్పోత్సవాన్ని రద్దు చేసినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు. ఆపై శాస్త్రోక్తంగా ఆలయాన్ని మూసివేశారు. గ్రహణం అనంతరం ఈరోజు ఉదయం ఆలయాన్ని తిరిగి తెరిచి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. డోలోత్సవ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు సాయి, సూపరింటెండెంట్ కిరణ్, అర్చక పురోహితులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ రోజు సాయంత్రం ఉగ్ర నరసింహ స్వామికి తెప్పోత్సవ డోలోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.

# జోన్ అధ్యక్షుడు హరీష్‌ను పరామర్శించిన మేయర్ శ్రీనివాస్

- ప్రమాదంలో గాయపడిన హరీష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని జాగ్రత్తలు సూచించిన మేయర్



**కరీంనగర్, మర్చి 3(నినాదం):** కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలికి గాయపడడంతో, కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం ఆయనను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న మేయర్, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలకు మేయర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకుడు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొపు మునీందర్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి, పొత్తూరు డబుల్ రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి

-నడిరోడ్డుపై నిరసనకు దిగిన ముత్యాల జగన్ రెడ్డి



**కరీంనగర్, మార్చి 3(నినాదం):** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి పొత్తూరు డబుల్ రహదారి నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యం, నిర్లక్ష్యంపై బీజేపీ మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి పనులు అసం పూర్తిగా వదిలేయడంతో ప్రజలు ప్రమా దాలకు గురవుతున్నారని ఆరోపిస్తూ ఆయన నడిరోడ్డుపై కూర్చుని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రహదారి ప్రతి ఎన్నికల సమయంలో హామీలకే పరిమితమైందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ముందుకు సాగలేదని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చి, పాత రహదారిని దెబ్బతీసి కంకర వేసి వదిలేసిందని ఆక్షేపించారు. కంకర రాళ్లు ఎగిరిపడుతూ చిన్నారులు, వృద్ధులు గాయపడుతున్నారని, ప్రతి రోజు ప్రమాద భయం నెలకొని ఉందన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి, అత్యవసర సేవలు సైతం అందుబాటులోకి రాని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ రహదారి సమస్య కేవలం అసౌకర్యం కాదని, ప్రజల ప్రాణాలకు ముప్పు అని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గుండ్లపల్లి, పొత్తూరు రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## అంబేడ్కర్ స్టేడియంలో ఉత్సాహంగా హోలీ వేడుకలు



**కరీంనగర్, మర్చి 3(నినాదం):** అంబేద్కర్ స్టేడియం ప్రాంగణంలో హోలీ పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. వాకర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ పండుగను సంబరంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, స్నేహభావాన్ని పంచుకున్నారు. సంగీతం, నృత్యాలతో స్టేడియం పరిసరాలు పండుగ వాతావర ణంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడు తూ, హోలీ పండుగ ఆనందం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. మన మధ్య ఉన్న భేదాలను పక్కనపెట్టి కలిసికట్టుగా జరుపుకునే పండుగ ఇదని, రంగులు జీవితాల్లో సంతోషం, కొత్త ఆశలను నింపుతాయని తెలిపారు. సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు ఎంతో అవసరమని చెప్పారు. ప్రజలు హోలీని సురక్షితంగా, బాధ్యతతో జరుపుకో వాలని, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఆనందాన్ని పంచుకో వాలని సూచించారు. ఈ వేడుకల్లో వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు, పోలీస్ సత్తన్న, ఆడెపు కమలాకర్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్ , మిర్యాల శ్రీధర్ రెడ్డి, తోడుపునూరి శ్రీనివాస్, లాడ్డి శ్రీనివాస్, టీకాదర్, జంగాలపల్లి కుమార్, దాసరి అశోక్, రవీందర్ రెడ్డి, పార్థసారథి, ప్రతాప్ రెడ్డి, సుదర్శన్, సిరి శంకర్ పాల్గొన్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా కొత్తకొండ ఆలయంలో ద్వారబంధన



**భీమదేవరపల్లి, మార్చి 3 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ ద్వారబంధన నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి పి. కిషన్ రావు తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం ప్రాతఃకాల పూజలు పూర్తయిన అనంతరం ఉదయం 7 గంటలకు ఆలయ ద్వారబంధన చేయనున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి 7 గంటలకు ఆలయాన్ని తిరిగి తెరిచి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బుధ వారం ఉదయం నుంచి స్వామివారి మరియు అమ్మవారి దర్శనాలు భక్తులకు యథావిధిగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.


## దేవుని ఎర్రవల్లిలో కామ దహనం



**చేవెళ్ళ మార్చ్ 03 (నినాదం):-** చేవెళ్ల మున్సిపల్ 3వ వార్డు దేవుని ఎర్రవ ల్లిలో కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాత్రి కామ దహనం నిర్వ హించారు. సంప్రదా య పద్ధతిలో దహన కట్టను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించిన అనంతరం కామ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సామ మాణిక్య రెడ్డి, సామ విట్టల్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, చీర శ్రీనివాస్, హరిజన్ రామకృష్ణ, కారికే రవీందర్, సుభాష్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కోటి యాభై రెండు లక్షలు కాజేసిన ఎల్ఐసి ఏజెంట్లు

-నకిలీ మరణ ధ్రువీకరణలతో “క్లెయిమ్‘ దోపిడీ ఇద్దరు ఏజెంట్ల మోసం బహిర్గతం




**అశ్వాపురం, మార్చి 3 (నినాదం):** అశ్వాపురం మండలం సీతారాంపురానికి చెందిన ఇద్దరు ఎల్ఐసీ ఏజెంట్లు భారీ మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. భద్రాచలం శాఖ పరిధిలో 39 మంది పాలసీదారుల పేరిట సుమారు రూ.1 కోటి 52 లక్షలను కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీతారాంపురం గ్రామానికి చెందిన ఈ ఇద్దరు ఏజెంట్లు నకిలీ పత్రాలు సృష్టించి, మరణించిన వారిపై పాలసీల కిస్తీలు చెల్లించినట్లు చూపించి, అనంతరం నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు తయారు చేసి బీమా మొత్తాన్ని స్వాహా చేసినట్లు సమాచారం. అంతేకాక, కొంతమంది పాలసీదారులు బ్రతికే ఉన్నప్పటికీ వారి పేర్లపై కూడా తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి బీమా క్లెయిమ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై అనుమానం వచ్చిన ఎల్ఐసీ ఉన్నతాధికారులు నేరుగా పాలసీదారులను సంప్రదించగా, పలువురు బ్రతికే ఉన్నారని తేలింది. దీంతో భద్రాచలం శాఖ మేనేజర్ చక్రవర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు భద్రాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనంగా హోలీ వేడుకలు



**మెట్ పల్లి మార్చి 3: (నినాదం):** పట్టణంలో ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. సోమవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్ట ణంలోని పలువురు ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హిందూముస్లిం సోదరులు కలిసి హోలీ ఆడుతూ ఐక్యతకు నిదర్శనంగా నిలిచారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ స్నేహ భావాన్ని వ్యక్తపరిచారు. సమాజంలో మత సామరస్యాన్ని పెంపొందించాలనే సంకల్పంతో వేడుకలు నిర్వహిం చినట్లు నిర్వాహకులు తెలిపారు.

# మహిళా సంఘాలకు సొంత భవనాలు

## పలు గ్రామాలకు 11భవనాలు మంజూరు
## ఒక్కో భవన నిర్మాణానికి రూ.10 లక్షలు
## ప్రారంభమైన నిర్మాణ పనులు



**కమలాపూర్, మార్చి 3 (నినాదం):** మహిళా సంఘాల సభ్యులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించు కోవాలంటే సొంత భవనాలు లేక సమావేశాలు నిర్వహించు కోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది. విఓల ఇంటి దగ్గరో, చెట్ల క్రిందనో కూర్చొని సమావేశాలు నిర్వహించుకునే వారు.గ్రామాల్లో గ్రామ సమైక్య సంఘాల ద్వారా మహిళలను సభ్యులుగా చేర్చి గ్రూపులుగా ఏర్పాటు చేశారు. ఈ సంఘాలలో ఉన్న సబ్యులకు స్వయం ఉపాధి కోసం వడ్డీలేని రుణాలను అందిస్తూ మహిళలు ఆర్థిక స్వాలంబన పొందడానికి తోడ్పాటును అందిస్తున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలు ఉండగా 54 గ్రామ సమైక్య సంఘాలు ఉన్నాయి. ప్రతి గ్రామైక్య సంఘానికి ఒక స్వంత భవనం నిర్మాణం చేయాలని ప్రభుత్వంనిర్ణయం తీసుకున్నారు. వాటికోసం గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆయా శాఖలకు సమాచారం అందించారు. మండలంలోని 24 గ్రామపంచాయతీ లలో గతంలో కొన్ని గ్రామాల్లో స్వంత భవనాలు నిర్మించారు. మిగిలిన గ్రామాల్లో స్వంత భవనాలు నిర్మించడానికి ప్రభుత్వ స్థలాలు ఉన్న గ్రామాల్లో ప్రతిపాదనలు పంపగా 11 గ్రామాలు వంగపల్లి, మాదన్నపేట, గోపాలపూర్, కానిపర్తి, గూడూరు, పంగిడిపల్లి, అంబాల, మర్రిపల్లి గూడెం, శనిగరం,ఉప్పులపల్లె,గ్రామ సమైక్యమహిళా సంఘాలకు నూతన భవనాలు మంజూరు చేశారు. కమలాపూర్ ఒక షేడ్ నిర్మాణం మంజురు చేశారు.

ఒక్కో గ్రామ సమైక్య మహిళా సంఘము భవన నిర్మాణానికి జాతీయ ఉపాది హామీ పథకం కింద రూ 10 లక్షలు మంజూరు చేశారు. దింతో మంజూరైన భవనాల్లో పలు గ్రామాల్లో భవనాల పనులు కొనసాగుతున్నాయి. గ్రామ సమైక్య సంఘాల భవనాల నిర్మాణాల కోసం నిధులు మంజూరయ్యాయి.

ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ మంజూరయ్యాయని ఇప్పటికే పలు గ్రామాల్లో పనులు ప్రారంభ మయ్యాయని, మిగితా గ్రామాల్లో పనులు త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని మండల ఐకెపి ఎపిఎం లలిత తెలిపారు.

## సహజ సిద్ధమైన రంగులు చల్లుకొంటూ హోలీ సంబరాలు



**మిర్యాలగూడ మార్చి 3 (నినాదం):** నిత్యం రకరకాల ఒత్తిడి లకు గురయ్యే దైనందిన జీవితంలో ఉత్సవాలు, పండుగలు అందరూ కలిసి మెలసి జరుపుకోవడం వల్ల నూతన ఉత్తేజం, ఉత్సాహం లభిస్తాయని మిర్యాలగూడ యోగా క్లబ్ నిర్వహకులు పయిడిమర్రి సురేష్, కోలా సైదులు ముదిరాజ్ అన్నారు. యోగా క్లబ్ సభ్యులతో సహజ సిద్ధమైన రంగులు చల్లుకొంటూ ఆనందం తో హోలీ పండుగను మంగళవారం జరుపుకొన్నారు. చెడుకు ప్రతీకైనా హోలీ కను దహనం చేయడం ద్వారా మంచిని తెలియజేసే కథలను గుర్తు చేసుకున్నారు.అనంతరం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయం లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి రంగులు పూసి, హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురువు కంచర్ల వెంకటేశ్వర్లు, సభ్యులు గుడిపాటి కోటయ్య, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, పంతులు, చక్కా రాజేందర్, గుంటూరు చంద్రశేఖర్, బీసీ నాయకులు మహేష్ గౌడ్, నాగభూషణం, అంజిరెడ్డి, శంకర్,అంబటి వీర నారాయణ, కండె ప్రభాకర్,అల్లంపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, రాంబాబు, సైదులు గౌడ్, మాధా నాగేశ్వరావు, శ్రీనివాస్, వెంకటయ్య, కర్నాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## అనంతగిరి పీహెచ్‌సీలో నేడు మెగా హెల్త్‌క్యాంప్



**కోదాడ మార్చి 3 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రజాపాలనలో భాగంగా నేడు అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు, అనంతగిరి మండల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ సూచించారు. క్యాంప్‌లో గైనకాలజీ, పిల్లల, కంటి, దంత, ఎముకల, షుగర్, బీపీ, జనరల్ మెడిసిన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయ మిత్రులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను సురక్షితంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సౌభ్రాతృత్వం, ఆనందం, ఐక్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యతను స్వాగతించటానికే హోలీ సంబరాలు

**డోర్నకల్ /మరిపెడ, మార్చి 3 (నినాదం):** మరిపెడ మండలంలోని పలు తండాలో ప్రజలు కుటుంబ సమేతంగా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ హోలీ పండుగ విశిష్టతను వారు తెలియజేశారు. వందలాదిబంది కుటుంబ సభ్యులు మహిళలతో సహా, చిన్నపిల్లలతో రంగులు వేసుకుంటూ తమదైన శైలిలో శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, తదుపరి ఆనందము ఐక్యతను స్వాగతించడానికి ఈ హోలీ పండుగను జరుపుకుంటారని వారు. ఈ పండుగ ప్రహ్లాదుడు హోలిక కథతో ముడిపడి ఉందని తెలిపారు.చాలా భారతీయ పండుగల మాదిరిగానే హోలీ కి కూడా ప్రకృతిలో లోతైన సంబంధాలు ఉన్నాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు అయూబ్ పాషా,పదో వార్డ్ కౌన్సిలర్ బేబీ శ్రీ రవి, 11వ వార్డ్ కౌన్సిలర్ సత్యవతి యుగంధర్, 13వ వార్డ్ కౌన్సిలర్ మైపాల్ రెడ్డి,ఐదో వార్డ్



కౌన్సిలర్ బోడ భాస్కర్, మాజీ వార్డ్ కౌన్సిలర్ పరశురాం, పదో వార్డ్ మాజీ కౌన్సిలర్ హథీరాం నాయక్,సైదుల్, కాలనీవాసులు, యువత, మహిళలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో యువత

**కోదాడ,మార్చి 3(నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురంలో హోలీ సంబరాలను యువత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులను పూసుకుంటూ ఆనందంగా గడిపారు. పెద్దలు కూడా పండుగ వేడుకల్లో పాల్గొని పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా రంగుల సందడి కనిపించింది. గ్రామ సర్పంచ్ కంటు లాజర్, ఉపసర్పంచ్ జగన్, మాజీ సర్పంచ్ రఘు, జర్నలిస్టు నరేష్ యూత్ సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.



# విద్యాశాఖ కమీషన్ రిపోర్ట్‌పై మతిభ్రమించి మాట్లాడుతుండ్లు

## నేతకానీ, మహర్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ స్టేట్ జనరల్ సెక్రటరీ రాజబాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్య శాఖ కమిషన్ రిపోర్ట్, కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులపై కేంద్ర మంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి హరీష్ రావు మతి భ్రమించి మాట్లాడుతున్నారని నేతకానీ, మహర్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ స్టేట్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ యూత్ లీడర్ రాజబాబు నేత మండిపడ్డారు. దేశంలో గొప్ప ఐఏఎస్ అధికారి ప్రస్తుత విద్య శాఖ కమిషన్ చైర్మన్ మురళిని యూనియన్ మినిస్టర్ బండి సంజయ్ అర్బన్ నక్సలైట్ అనడం ఒక హేనమైన చర్య అని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు ఎండ గడితే అర్బన్ నక్సలైట్ అవుతారా అని ఆయన ప్రశ్నించారు. కనీసం విద్య పైన, విద్య వ్యవస్థ పైన అవగాహన లేకుండా విద్య కమిషన్ రిపోర్ట్ ను చెత్త బుట్టలో పడేయాలనడం చూస్తుంటే దేశంలో విద్య వ్యవస్థ నాశనం కావాలని కోరుకుంటూన్నారని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. భూపాల్ పల్లి జిల్లాలో పీపుల్స్ కలెక్టర్ గా పేరు తెచ్చుకొని గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ గవర్నమెంట్ లో ఎడ్యుకేషన్ అడ్వైసర్ గా మంచి పేరు తెచ్చుకున్న మురళి నేతృత్వంలో 2024 సెప్టెంబర్ 4 ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు చేసి దానికి మురళిని చైర్మన్ గా నియమించినట్లు ఆయన వివరించారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో టీచర్ని పెట్టిన మీ తెలివి విద్య వ్యవస్థ పై మీకున్న అవగాహనా చాలా స్పష్టంగా తెలియ చేస్తుందన్నారు. విద్య వ్యవస్థ పైన సీఎం రేవంత్ రెడ్డి పై విద్య శాఖ కమిషన్ చైర్మన్ సభ్యులని మరో సారి అర్బన్ నక్స లైట్స్ అంటే ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సాయి గిరిధర్‌ను సన్మానించిన సర్పంచ్ హసీనాబాను



**మహదేవపూర్, మార్చి 3 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న ఠాకూర్ కేసర్ సింగ్ కుమారుడు సాయి గిరిధర్ సి ఏ (చార్టెడ్ అకౌంటెంట్ )పూర్తి చేయటంతో స్థానిక సర్పంచ్ హసీనాబాను కార్యవర్గము మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనాబాను మాట్లాడుతూ సి ఏ పూర్తి చేయటం చాలా కష్టమని, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్తే సాధించవచ్చు అని ఆమె అన్నారు. గ్రామ యువత సాయి గిరిధర్ ను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివి ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుంగల శ్రీజ, కార్యదర్శి కల్పన, వార్డు సభ్యులు నయుముద్దీన్, గడ్డం స్వామి, చంద్రమౌళి, అస్రార్, శేఖర్, మొహమ్మద్, సిబ్బంది రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 30వ వార్డులో ఘనంగా హోలీ

**కోదాడ, మార్చి3(నినాదం):** కోదాడ పట్టణంలోని 30వ వార్డులో సోమవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. యువత, విద్యార్థులు రంగులతో వీధుల్లోకి వచ్చి ఉత్సాహభరితంగా ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ, ఆటపాటలలో మునిగి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. వార్డ్ కౌన్సిలర్ కారంగుల ఉమా అంజన్ గౌడ్ యువతతో కలిసి హోలీ వేడుకలో పాల్గొని ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అభివృద్ధికి యువత సహకారం తప్పనిసరని అన్నారు.



# మండలంలో రంగుల హోలీ సందడి

**చింతపల్లి, మార్చి 3(నినాదం):** స్నేహం, ఐక్యత, ఆనందానికి ప్రతీకగా నిలిచిన హోలీ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే చిన్నారులు, యువత సహజ రంగులతో ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని ఐక్యతను చాటుకున్నారు. పండుగకు ముందు రోజు సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లో హోలికా దహనం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ మధ్యలో ఏర్పాటు చేసిన అగ్నికి గ్రామస్థులు ప్రదక్షిణలు చేసి కుటుంబ సౌఖ్యం, పంటల అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.కొన్ని గ్రామాల్లో యువత డప్పుల మేళాలతో ఊరేగింపులు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వంటకాలు తయారు చేసి పొరుగువారితో పంచుకున్నారు. పిల్లలు గులాల్ రంగులతో హర్షోత్సాహంగా ఆడుకున్నారు. మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద యువత ఆనందోత్సవాలతో చిందులు వేయగా, మహిళలు, చిన్నారులు



కలిసి రెయిన్ డాన్స్ చేస్తూ ఎంతో ఆనందంగా రంగులు పులుముకున్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల పర్యవేక్షణ కూడా కొనసాగింది.

# రంగులు చల్లుకుంటూ సంబరాలు





**మునుగోడు, మార్చ్ 3 (నినాదం):** మునుగోడులో హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.పట్టణంలోని 9వ వార్డు గణేష్ నగర్ కాలనీలో మాజీ ఎంపీటీసీ కుంటల రాజేశ్వరి ఆధ్వర్యంలో, హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో, యువకులు పెద్దలతో కలిసి హోలీ ఉత్సాహంగా ఆడుతూ, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, హోలీ రంగుల హోలీ చమకేలిల హోలీ అంటూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రాజేశ్వరి మాట్లాడుతూ, హోలీ అనేది రంగులు, ప్రేమ మరియు వసంతాల పండుగగా జరుపుకునే ప్రధాన హిందూ పండగ. ఇది దేవత లైన రాధా మరియు కృష్ణుల శాశ్వతమైన మరియు దైనిక ప్రేమను జరుపుకుంటుంది. ఈరోజు చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందని, హిరణ్యకశిపుడు పై నరసింహుడిగా విష్ణును సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ఈ హోలీ వేడుకలలో, ఐతరాజు సరిత-సత్యం, దేవి శ్రీ ప్రసాద్, రాజేష్, యాదమ్మ, వజ్రమ్మ, ఎల్లమ్మ, మాధవి, వాణి, రవళి, ధనమ్మ, శిరీష, పల్లవి, చిన్నారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు కృతజ్ఞతగా పంచాయతీ కార్యదర్శికి ఘన వీడ్కోలు





**అశ్వాపురం, మార్చి 3 (నినాదం):** అశ్వాపురం మండలంలోని మొండి కుంట మేజర్ గ్రామ కార్యదర్శిగా సుమారు మూడు సంవత్సరాల పాటు సేవలందించిన ఆరెల్లి ప్రవీణ్ కుమార్ బదిలీపై ఇతర ప్రాంతానికి వెళ్తున్న సందర్భంగా గ్రామ పెద్దలు ఘనంగా వీడ్కోలు పలికారు.మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆయనకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో ఆయన చూపిన నిబద్ధత, పరిపాలనా సామర్థ్యాన్ని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణతో పాటు యూనియన్ బ్యాంక్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కమటం వెంకటేశ్వరరావు, కందిమల్ల రామిరెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి, కొండబతుల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, పినికేసి సుధాకరరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, పర్వత నరేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు రా. శాంబారెడ్డి, తోట చైతన్య, మూతి రమణి, కొమరం రాము, గాదె మల్లికార్జున, పసుల ప్రభాకర్, పగడాల భరత్ రెడ్డి, శ్యామ్ సుందరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రైస్‌మిల్లర్స్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు


**మిర్యాలగూడ మార్చి 3 (నినాదం):** హోలీ పండుగను పురస్కరించుకొని మంగళవారంమిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను రైస్ మిల్లర్స్ అందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. రంగురంగులను చల్లి పూసుతూ అంగరంగ వైభవంగా హోలీ వేడుకలు నిర్వహించారు. కర్నాటి రమేష్, డాక్టర్ బండారు కుశలయ్య ల ఆట పాటలతో డ్యాన్సులతో అలరించారు.హోలీ పండుగ సంబరాలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోళ్ళ రామ్ శేఖర్, సెక్రటరీ వెంకటరమణ చౌదరి (బాబి), జాయింట్ సెక్రెటరీ పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందే రాము, స్టేట్ జాయింట్ సెక్రెటరీ రేపాల మధుసూదన్, మాజీ అధ్యక్షులు మంచుకొండ



వెంకటేశ్వర్లు, రేపాల అంతయ్య, సహచర రైస్ మిల్లర్స్ అందరూ హోలీ వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ మట్టి తవ్వకాలు !





## ఇసుక రీచ్‌లకు తరలింపు
## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**మహదేవపూర్, మార్చి 3(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని సూరారం గ్రామ పరిధిలో నుండి కొన్ని ఇసుక రీచ్ లకు అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి జెసిబి లతో లారీల ద్వారా మట్టి రవాణా చేస్తున్న అధికార యంత్రాంగం మాత్రం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. పట్టించుకోవాల్సిన రెవెన్యూ అధికారులు తమకేమి సంబంధం లేదు అన్నట్లు చూసి చూడనట్లు వివరిస్తుండటంతో మట్టి మాఫియా అర్ధరాత్రి భారీగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. లిచిన్న కాళేశ్వరం క్రింద భూములు పోతున్నాయని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కింద కెనాల్ తవ్వకాలలో తమ భూములు పోతున్నాయని సూరారం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా భారీ ఎత్తున మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు కానీ రెవిన్యూ అధికారులు కానీ తమకేమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తుండటంతో మట్టి మాఫియా చెలరేగి అర్ధరాత్రి వేళల్లో మట్టిని తరలిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మట్టి తరలిస్తున్న ఇసుక రీచ్ ల యజమానులపై మరియు మట్టి తవ్వకట్లు చేపట్టి సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వాటర్ సప్లై సంపులో పడి యువకుడు మృతి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు పక్కనే ఉన్న వాటర్ సప్లై సంప్‌లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన కాటారం మండలంలో చోటు చేసుకుంది. మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన పొలం రాజేందర్ (21) కూలి పని చేసుకుంటూ జీవించేవాడు. మార్చి 1 (ఆదివారం) రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన హోండా షైన్ మోటార్ సైకిల్‌పై ఇంటి నుండి బయలుదేరారు. ఆ తర్వాత రాజేందర్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. మంగళవారం తెల్లవారుజామున కాటారంలోని జెన్‌కో కార్యాలయం ముందున్న వాటర్ సప్లై సంపులో రాజేందర్ మృతదేహం తేలి ఉన్నట్లు అతని మేనమామ జంబుల బాపు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రాజేందర్ ప్రయాణిస్తున్న బైక్ నియంత్రణ కోల్పోయి సంపులో పడిపోవడం వల్లనో, లేదా గుర్తుతెలియని వాహనం ఏదైనా ఢీకొట్టడం వల్ల సంపులో పడి మరణించి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఘటనా స్థలంలోనే రాజేందర్ మోటార్ సైకిల్ కూడా లభ్యమైంది. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పేదల ఇళ్లు కూలిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

## కవిత హెచ్చరిక... మూసీ సుందరీకరణ పేరుతో వివక్ష..

### అక్రమ నిర్మాణాలపై 'జాగృతి' న్యాయపోరాటం

**రాజేంద్రనగర్, మార్చి3 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పేదల గూడు చెడగొట్టి, పెద్దల అక్రమ కట్టడాలను కాపాడుతున్నారని ఆమె మండిపడ్డారు. మంగళవారం నార్సింగి సర్కిల్ సర్కిల్ పరిధిలోని శ్రీ ఆదిత్య గేటు ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న జాగృతి నాయకులు ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో పేదల ఇళ్లను బలవంతంగా కూల్చివేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం: అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న వారిని పోలీసులు బలప్రయోగంతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని కవిత పేర్కొన్నారు. మూసీ నది మధ్యలో పెద్దలు నిర్మించిన భారీ భవనాలను వదిలేసి, నిరుపేదలు నివసిస్తున్న ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ పక్షపాత వైఖరికి నిదర్శనమని విమర్శించారు.



బీఆర్ఎస్ హయాంలో అనుమతులు పొందిన నిర్మాణాలనే ఇప్పుడు కాంగ్రెస్ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. హైడ్రాకు సవాల్: నిజంగా ప్రభుత్వం పేదల పక్షాన ఉంటే.. రేపు హైడ్రా బుల్‌డోజర్లు మూసీ ఒడ్డున ఉన్న పెద్దల భవనాలపైకి వెళ్లాలి. అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటేనే ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిని నమ్ముతాం" అని ఆమె సవాల్ విసిరారు. సాధారణ నిర్మాణాలకు మూసీ నుంచి 30 మీటర్ల దూరం ఉండాలని నిబంధనలు పెడుతున్న ప్రభుత్వం, కొందరు వ్యక్తుల భవనాలు కేవలం 5 మీటర్ల దూరంలో ఉన్నా ఎలా అనుమతిస్తుందని ఆమె ప్రశ్నించారు.

"వెలుగుమట్లలో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చినందుకు ఈ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అక్రమ నిర్మాణాలపై 'తెలంగాణ జాగృతి' ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తాం." కల్వకుంట్ల కవిత అన్నారు బాధితులకు అండగా ఉంటామని, ప్రభుత్వం తన మొండి వైఖరి వీడకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని కవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒరిగిన విద్యుత్ స్తంభం.. పొంచి ఉన్న ముప్పు

**అమరచింత, మార్చి 3, (నినాదం):** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని పదో వార్డులో విద్యుత్ స్తంభం ఒకపక్క ఒరిగి కాలనీవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వార్డులోని చిన్న నాగరాజు ఇంటి కి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం ఒకపక్క ఒరిగిపోయింది. స్తంభం కింద పూర్తిగా శిథిలమై తుప్పు పట్టడంతో ఎప్పుడు కూలిపోతుందోనని కాలనీవాసులు అడలిపోతున్నారు. మున్సిపల్ కమిషనర్ విద్యుత్ శాఖ సిబ్బంది స్తంభాన్ని మార్చి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు తోకలి రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. కమిషనర్, విద్యుత్ అధికారులు పట్టించుకోకపోతే కాలనీ వాసులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.





# పసిబిడ్డను ఒడిలో పెట్టుకుని బతుకు పోరాటం

## కోదాడలో కలిచివేసిన దృశ్యం



**కోదాడ, మార్చి 3 (నినాదం):** కోదాడ పట్టణంలోని ఓ చికెన్ షాపులో హృదయాన్ని కదిలించే దృశ్యం కనిపించింది. 28 ఏళ్ల యాస్మిన్ భర్త మద్యానికి బానిసై వదిలి వెళ్లాడు. కుటుంబ భారం మొత్తం ఆమె భుజాలపై పడింది. ఇద్దరు పిల్లలకు తల్లిగా, ఇంటికి అండగా నిలవాల్సిన పరిస్థితి రావడంతో స్థానిక మాంసం దుకాణంలో చేస్తుంది.ఈమెకు ఎనిమిదేళ్ల పెద్దబాబు, నాలుగు నెలల పసికందు ఉన్నారు. పసిబిడ్డను చూసుకునే వారు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో, చిన్నారిని షాపుకే వెంట తీసుకువచ్చి పని చేసుకుంటోంది. ఒకవైపు చేతిలో పని, మరోవైపు ఉయ్యాలలో పసికందు—ఇలా కష్టనష్టాలను నవ్వుతో భరిస్తూ యాస్మిన్ జీవన పోరాటం కొనసాగిస్తోంది. బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూ కష్టపడుతున్న యాస్మిన్ ధైర్యాన్ని పలువురు అభినందిస్తున్నారు. అయితే ఆర్థిక ఇబ్బందులతో పోరాడుతున్న ఈ కుటుంబానికి దాతల సహాయం అత్యవసరం. మంచివారి చేయూత అందితే ఈ తల్లికి కొంత ఊరటనిచ్చినట్టవుతుంది.

# ఈ ఏడాది రెండు రోజులు హోలీ పండుగ



**భీమదేవరపల్లి, మార్చి 3 (నినాదం):** ఈ సంవత్సరం హోలీ పండుగను రెండు రోజులు ప్రజలు జరుపుకుంటున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మండల వ్యాప్తంగా కొంతమంది ప్రజలు మంగళవారం హోలీ పండుగను జరుపుకోగా, మరికొందరు వేద పండితుల సూచనల మేరకు బుధవారం జరుపుకుంటున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం కామదహనం అనంతర రోజు హోలీ పండుగను జరుపుకుంటారు. అయితే 2026 సంవత్సరంలో కామదహనం తరువాత సంపూర్ణ చంద్రగ్రహణం ఉండటంతో, మంగళవారం హోలీ పండుగ జరుపుకోవద్దని వేద పండితులు సూచిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ప్రభుత్వం మంగళవారమే హోలీ పండుగకు సెలవు ప్రకటించడంతో ప్రజల్లో సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో కొంతమంది ప్రజలు మంగళవారం రంగుల పండుగను ఘనంగా జరుపుకోగా, మరికొందరు బుధవారం హోలీ జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో మండలంలో ఈసారి హోలీ పండుగ రెండు రోజుల పాటు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. గ్రామ గ్రామాల్లో యువత రంగులతో సందడి చేస్తూ హోలీ వేడుకల్లో పాల్గొంటుండగా, పెద్దలు వేద సంప్రదాయాలను అనుసరించి బుధవారం పండుగను జరుపుకోవాలని భావిస్తున్నారు. హోలీ పండుగపై నెలకొన్న ఈ భిన్నాభిప్రాయాల మధ్య కూడా ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన 99 రోజుల " ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమములో మంగళవారం పాల్గొన్న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ - గద్వాల ప్రతినిధి మార్చి 3(నినాదం )

# నేడు విరోష్ దంపతుల రిసెప్షన్

## ఆహ్వానం ఉన్నవారికే ఎంట్రీ



టాలీవుడ్ స్టార్ కపుల్ విజరు దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదరుపూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్ గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# 5న వృషకర్మ గ్లింప్స్ విడుదల

అక్కినేని నాగచైతన్య హీరోగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దర్శకుడు కార్తీక వర్మ దండు తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో దీనిపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. ఈ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్వహించేందుకు మేకర్స్ ఒక ఆసక్తికరమైన వేదికను ఎంచుకున్నారు. ఈ నెల 5న విడుదల కానున్న 'వృషకర్మ' గ్లింప్స్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పి సి ఎక్స స్క్రీన్‌పై ప్రదర్శించనున్నారు.





# కేరళ స్టోరీ-2 నుంచి కేరళ తొలగించాలి




బాలీవుడ్ నుంచి వచ్చిన 'ది కేరళ స్టోరీ 2' సినిమా టైటిల్ వివాదం కేరళ హైకోర్టులో మరో మలుపు తిరిగింది. ఈ చిత్ర పేరు నుంచి 'కేరళ' అనే పదాలను తొలగించాలని కోరుతూ తాజాగా మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. కేరళ రాష్ట్రాన్ని ఉగ్రవాదానికి, మత మార్పిడులకు నిలయంగా చిత్రీకరిస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా ఈ సినిమా ఉందని పిటిషనర్లు ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై కోర్టు కూడా స్పందిస్తూ.. సినిమా విడుదలను వాయిదా వేయగా.. చిత్రబృందం డివిజన్ బెంచ్ నుంచి పర్మిషన్ తెచ్చుకుని విడుదల చేసింది. అయితే ఈ సినిమా విడుదలైన అనంతరం సినిమా టైటిల్‌ను మార్చాలంటూ ఒక రిటైర్డ్ సోషల్ సైన్స్ టీచర్, హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఒక మహిళా న్యాయవాది కలిసి పిటిషన్‌ను వేశారు.



# పెద్ది రన్‌టైమ్‌పై ఊహాగానాలు

## ఆ వార్తలను కొట్టి పారేసిన చిత్రబృందం

ప్రస్తుతం టాలీవుడ్‌లో భారీ నిడివి గల సినిమాల ట్రెండ్ నడుస్తోంది. కంటెంట్ బలంగా ఉంటే మూడు గంటలకు పైగా రన్ టైం ఉన్నా ప్రేక్షకులు ఆదరిస్తారని రీసెంట్‌గా 'పుష్ప 2' నిరూపించింది. ఈ క్రమంలోనే సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా కూడా 3 గంటల కంటే ఎక్కువ నిడివితో ఉండబోతోందని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. సినిమా రఫ్ కట్ ఏకంగా 4 గంటలకు పైగా వచ్చిందని, ఎడిటింగ్ తర్వాత కూడా అది 3 గంటల పైనే ఉంటుందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని చిత్ర వర్గాలు కొట్టిపారేశాయి. సినిమా నిడివి గురించి వస్తున్నవన్నీ ఊహాగానాలేనని, అభిమానులు వీటిని నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. షుటింగ్ దశలో ఉన్న సినిమా రన్ టైం గురించి ఇప్పుడే మాట్లాడటం సరికాదని, దర్శకుడు



బుచ్చిబాబు ఒక పక్కా ప్లానింగ్‌తో సినిమాను రూపొందిస్తున్నారని తెలిపారు. ఒక ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆడియన్స్‌కు బోర్ కొట్టకుండా సరైన నిడివితోనే వస్తుందని భరోసా ఇచ్చారు. వృద్ధి సినిమాస్ పతాకంపై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తోంది.

NINADAM CINEMA

# సతీ లీలావతి విడుదల వాయిదా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షుటింగ్ చివరి దశకు చేరుకుంది. నరేష్, వీటీవీ గణెళిష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. మొదటగా మార్చి 6న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసు కోవడంతో రిలీజ్‌ను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దుర్గాదేవి పిక్చర్స్ విడుదల చేసిన ప్రకటనలో, 'లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన 'సతీ లీలావతి' చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయాలని భావించాం. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిర్ణయించిన తేదీన విడుదల సాధ్యంకాలేదు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఎలాంటి రాజీ లేకుండా, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా చిత్రాన్ని సిద్ధం చేస్తున్నాం' అని పేర్కొన్నారు.



# అల్లు వారింట పెళ్లి బాజాలు



## ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసెప్షన్

అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787